ఉదయం *

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

విజయవాడ
గురువారం
20—1—1977
THEANDHRAPATRIKA
Regd. H / VJ No. 49

FOUNDER : DESODDHARAKA K. NAGESWARA RAO

నంపుటం : 63
సంచిక : 285
పుటలు : 6
వెల : 30 పైసలు

ఆంధ్ర సచిత్ర వారపత్రిక
ప్రతి శుక్రవారం
కొత్త సీరియల్స్‌తో, వ్యంగ్య చిత్రాలతో, తాజా సినీ వార్తలతో వెలువడుచున్నది. తప్పక చదవండి!

తలనొప్పి జలుబు & ఫ్లూలకు తీసుకోండి
PLUSPRIN
ప్లస్ ప్రిన్ సత్వర నివారణకు 'ప్లస్' శక్తితో

లోక్‌సభను రద్దుచేస్తూ రాష్ట్రపతి ప్రకటన

శ్రీమతి గాంధికి రంగా అభినందన

విజయవాడ, జనవరి 19 : తన విధానాలపై ప్రజల ఆమోదాన్ని తాజాగా రూపొందాలన్న నిర్ణయాన్ని తీసుకున్న ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధిని శ్రీ ఎన్. జి. రంగా అభినందించారు.

ప్రధాని నాయకత్వం పట్ల, పేదరికం నిర్మూలనకు ఆమె సాగిస్తున్న ఉద్యమం పట్ల తమ విశ్వాసాన్ని రెట్టింపు వ్యక్తం చేయడానికి జాతి సిద్ధంగా వున్నదన్న విశ్వాసాన్ని ఆయన వెలిబుచ్చారు.

మార్చిలో ఎన్నికలు జరపాలన్న ప్రధాన మంత్రి నిర్ణయంపట్ల, భారతీయ లోక్‌దల్ రాష్ట్రశాఖ కార్యదర్శి శ్రీ వై. ఇ. సంతృప్తి ప్రకటించారు.

విజయవాడ సిటీ కాంగ్రెస్ సభ్యుని హర్షం

ప్రధానమంత్రి నిర్ణయం ప్రజాస్వామ్య నిర్ణయమని ప్రజల మద్దతు పూర్తిగా ప్రధానికి కలదని విజయవాడ సిటీ కాంగ్రెసు సభ్యుడు శ్రీ కోట శంకరశర్మ హర్షం ప్రకటించారు. ప్రధానిని అభినందిస్తూ ఆయన తంతి పంపారు.

న్యూఢిల్లీ, జనవరి 19 : రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్‌అలీఅహ్మద్ లోక్‌సభను రద్దు చేశారు.

రాజ్యాంగంలోని 85వ అధికరణం రెండవ క్లాజులో సబ్‌క్లాజు బి క్రింద తమకు సంక్రమించిన అధికారాలను పురస్కరించుకుని తాము లోక్‌సభను రద్దు చేస్తున్నట్లు జనవరి 18 వ తేదీగల తమ ఉత్తర్వులో రాష్ట్రపతి పేర్కొన్నారు.

లోక్‌సభను రద్దుచేసి, తిరిగి ఎన్నికలకు ఉత్తర్వునివ్వవలసిందని రాష్ట్రపతికి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి యిచ్చిన సలహాను పురస్కరించుకుని ఈ ఉత్తర్వు జారీ అయింది.

కొత్త లోక్‌సభకు పోలింగ్ మార్చి నెలలో జరగగలదని భావించబడు తున్నది. 1977—78 సంవత్సరపు బడ్జెట్ సమర్పించబడేలోపుల ప్రస్తుత బడ్జెట్ కాలానికి మించిన కాలానికి ప్రభుత్వ ఖర్చును ఆమోదించడానికి మార్చి నెలాఖరులోగా కొత్తలోక్‌సభ సమావేశమవుతుంది.

20 సూత్రాల కార్యక్రమానికి ప్రజల మద్దతు: ప్రధాని వివరణ

న్యూఢిల్లీ, జనవరి 19: 20 సూత్రాల కార్యక్రమానికి, యువజనకాంగ్రెసు వారి కార్యక్రమానికి పెద్దగా లభిస్తున్న మద్దతు చూస్తూంటే ప్రగతిపథంలో గల అవరోధాల తొలగించడానికి ప్రజలు ఆత్రుతతో ఉన్నారని తెలుస్తున్నదని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి పేర్కొన్నారు.

1972 మధ్య కాలంనుంచి 1974 మధ్య కాలంవరకు భారతదేశం ఆర్థికసంక్షోభాన్ని అనుభవించింది. ధరల పెరుగుదల యీ కాలంలో విపరీతంగా ఉంది. భారత దేశంలో ఆర్థిక విస్ఫోటం అన్న గ్రంథానికి సీటిక వ్రాస్తూ ప్రధాని ఈ విషయాలను ప్రస్తావించారు.

సంక్షోభానికి పెక్కు కారణాలను ప్రధాని పేర్కొన్నారు. మనం పనిచేసే తీరులో పెక్కు బలహీనతలు ఉన్నాయి. ఉన్న సామర్థ్యాన్ని చాల తక్కువగా వినియోగించుకోవడం, సామర్థ్యంలోపం, అమలులో అంతరాయాలు మున్నగునని ఆమె పేర్కొన్నారు.

ప్రజలు ఎదుర్కొనవలసిన కష్టాలు, వారి బాధలు, సంక్షోభం స్వరూపంపల్ల యుద్ధ ప్రాతిపదికగా కార్యక్రమాల అమలు జరుపవలసి వచ్చిందని ప్రధాని అన్నారు.

1974 జూలైలో బెంగళూరుతో తాము ప్రసంగిస్తూ రాజకీయాల పక్కకు నెట్టి జాతి యావత్తు ప్రయత్నం చేయవలసినదని విజ్ఞప్తి చేశామని, ద్రవ్యోల్బణాన్ని అరికట్టడానికి అత్యధిక ప్రాధాన్యం యిచ్చే శ్రేయస్కరమైన కార్యక్రమాన్ని ప్రకటించామని ప్రధాని వివరించారు. ప్రభుత్వం తీసుకున్న చర్యల ఫలితంగా 1974 సెప్టెంబరు చివరి నుండి ధరలు తగ్గనారంభించాయి.

అయితే ప్రభుత్వం తలపెట్టిన కార్యక్రమాలకు కొన్ని వర్గాల నారు ఉద్దేశ్య పూర్వకంగా చేసిన ప్రయత్నాల వల్ల ఆటంకం కలిగింది. ఆర్థిక వ్యవస్థను ఛిన్నాభిన్నం చేయడానికి అవర్గాలు ప్రయత్నించాయి. రాజకీయ స్థబ్దతకు యత్నించాయని అన్నారు.

1975 జూన్ 25 వ తేదీన అత్యవసర పరిస్థితి ప్రకటన జరిగింది. రాజకీయ నవల్‌ను ఈ ప్రకటన ఎదుర్కొన్నది. ఆర్థిక పునర్నిర్మాణానికి సంబంధించిన మనుపటికార్యక్రమాలను తీర్చడానికి వీలు కల్పించింది.

ఈ పరిస్థితులలో 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమం ప్రకటించడం జరిగింది. ఇంత వరకు నిర్లక్ష్యంగా చూడబడుతూ వచ్చిన ప్రభుత్వ కార్యక్రమాలలో భాగమైన కొన్నింటిని అవలంబించమని యువజన కాంగ్రెసును ప్రోత్సహించాము.

ఈ కార్యక్రమాలకు పెద్ద ఎత్తున మద్దతు యిస్తూ ప్రగతి పథంలో గల అవరోధాం తొలగించడానికి దేశ ప్రజలు సంసిద్ధులయి ఉన్నారని ప్రధాని వివరించారు.

సాహసోపేతమైన ప్రధాని చర్య: నాయకుల ప్రశంసలు

బెంగుళూరు, జనవరి 19 : మార్చిలో లోక్‌సభకు ఎన్నికలు జరపాలని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి తీసుకున్న నిర్ణయాన్ని కర్నాటక పి. సి. పి. అధ్యక్షుడు, రాష్ట్ర ఆహార, పౌర సరఫరాల మంత్రి శ్రీ కె. హెచ్. పాటిల్ చిన్న ఎంతగానో ప్రశంసించారు.

కర్నాటకలోని అన్ని నియోజక వర్గాలలోను సంపూర్ణ విజయం కలగగలదని ప్రధానికి హామీయిస్తూ, ఆర్థిక, రాజకీయ వినాశనంనుంచి దేశాన్ని రక్షించిన శ్రీమతి ఇందిరాగాంధికి బలం చేకూర్చవలసిందని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

లోక్‌సభ రద్దు, ఎన్నికలకు ఉత్తర్వు ప్రధాని ప్రజాస్వామిక విలువలను పూర్తిగా కుక్కుబడిపుచ్చారని నిర్భయాత్మకంగా సూచిస్తున్నాయని కర్నాటక పరిశ్రమల మంత్రి శ్రీ ఎన్. ఎం. కృష్ణా పేర్కొన్నారు.

పంజాబ్ కాంగ్రెస్ వాదుల హర్షం

ప్రజాస్వామ్యం పట్ల ప్రధాని ప్రేమను ఈ చర్య ఋజువు చేస్తున్నదని పంజాబ్ ప్రదేశ్ కాంగ్రెస్ సంఘం ప్రతినిధి శ్రీ నిర్మల్ సింగ్ చెప్పారు. ఇది ధైర్య సాహసాలతో కూడిన చర్య అని ఆయన అన్నారు.

ఎన్నికలలో పాల్గొనాలన్న ఆసక్తి కాంగ్రెస్‌కులేదని చెప్పగోలేక వారికి ఈచర్య చెంపపెట్టని పంజాబ్ విధానసభ ఉపసభాపతి శ్రీ సుర్జిత్‌సింగ్ గిల్ పేర్కొన్నారు. శ్రీమతి గాంధి తీసుకున్న పెక్కు ఇతర నిర్ణయాలవలెనే ఇది కూడా ప్రజాసామాన్యానికి సంక్షేమవారి అని చరిత్ర ఋజువు చేయగలదని ఆయన అన్నారు.

శ్రీమతి గాంధి నిర్ణయం సాహసోపేతమైనదని, అవినీతి విమర్శించేవారికి చెంపపెట్టని పంజాబ్ పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ ఎం. ఎస్. గిల్ పేర్కొన్నారు.

తమిళనాడులో

భారతదేశంలో ప్రజాస్వామ్యం చచ్చిందని, నియంతృత్వ వ్యవస్థ ఏర్పడిందని పాశ్చాత్య దేశాలు, దేశంలోని కొందరు పొగిడిన ఇందిర పూరితమైన ప్రచారం తప్పుడు ప్రచారమని ఋజువైందని తమిళనాడు కాంగ్రెస్ సంఘం అధ్యక్షుడు శ్రీ మూపనార్ పేర్కొన్నారు.

శ్రీమతి గాంధి నియంత అవుతున్నట్లు దేశంలోను విదేశాలలోను ప్రచారం చేసే వారికి సరైన దెబ్బ అని తమిళనాడు యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కె. జగవీర పాండ్యన్ అన్నారు.

ప్రధాని ప్రకటన ప్రజాస్వామ్యంలో ఆమె విశ్వాసాన్ని తెలియజేస్తున్నదని అఖిల భారత అణ్ణా డి. ఎం. కె. నాయకుడు శ్రీ ఎం. బి. రామచంద్రన్ చెప్పారు.

ప్రధాని చర్య సాహసోపేతమైనదని ముస్లిం లీగ్ తమిళనాడు శాఖ అధ్యక్షుడు శ్రీ అబ్దుల్ సమద్ చెప్పారు. ప్రధానిపై జరిగిన దుష్ప్రచారాన్ని యీ ప్రకటన ఛిన్నాభిన్నంచేసి వేసిందని ఆయన పేర్కొన్నారు.

వాజ్‌పాయ్ హర్షం

జనసంఘం నాయకుడు శ్రీ అటల్ బిహారీ వాజపాయ్ ప్రధాని ప్రకటన పట్ల హర్షం వ్యక్తం చేశారు.

యు. పి. ముఖ్యమంత్రి హర్షం

శ్రీమతి గాంధి నాయకత్వం క్రింద సమర్థభారత నిర్మాణానికి ప్రజలకు మరొకసారి అవకాశం వచ్చిందని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ ఎన్. డి. తివారి పేర్కొన్నారు.

గుజరాత్ ముఖ్యమంత్రి ప్రశంస

ప్రగతి సాధన మార్గంగా ప్రజాస్వామ్యం పట్ల దేశానికిగల ప్రగాఢ విశ్వాసం మరొకసారి నిస్సంశయంగా ఋజువైందని గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీ మాధవ్‌సింగ్‌సోలంకి పేర్కొన్నారు.

బీహార్ ముఖ్యమంత్రి హర్షం

తాము నిజమైన ప్రజాస్వామ్యవాదినని ఆమె ప్రపంచానికి ఋజువు చేశారని బీహార్ ముఖ్యమంత్రి డాక్టర్ జగన్నాథ్ మిశ్రా పేర్కొన్నారు.

సమర్థవంతమైన శ్రీమతి గాంధి నాయకత్వం క్రింద దేశం, కాంగ్రెసుపార్టీ కొత్త శక్తితో ముందుకు పోగలవనడంలో తమకెలాంటి సందేహం లేదని ఆయన చెప్పారు.

ఎం. పి. సి. సి. అధ్యక్షుని ప్రకటన

ప్రధాని తీసుకున్నది చాలా మంచి నిర్ణయమనీ తప్పక గెలుపొందగలమని తమ విశ్వాసమని మహారాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెసు సంఘం అధ్యక్షుడు శ్రీ సావంత్ పేర్కొన్నారు.

ఇటీవల కాలంలో ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ప్రభుత్వం ప్రకటించిన విధానాలకు ప్రజల నుంచి కొత్తగా మద్దతు పొందాలని పెక్కు ప్రతిపక్షాలు కోరిన కోర్కెను ప్రధాని ప్రకటన తీరుస్తున్నదని బొంబాయి ప్రదేశ్ కాంగ్రెసు సంఘం అధ్యక్షుడు డాక్టర్ ఎం. ఆర్. వ్యాస్ చెప్పారు.

మెహతాబ్ హర్షం

లోక్‌సభకు ఎన్నికలు జరపాలని శ్రీమతి గాంధి నిర్ణయించడం "అత్యంత విజ్ఞతయుతమైన చర్య" అని ఒరిస్సా ముఖ్యమంత్రులలో ఒకరయిన డాక్టర్ హరేకృష్ణ మెహతాబ్‌నిన్న రాత్రి పేర్కొన్నారు.

మార్చిలో లోక్‌సభకు ఎన్నికలు జరపాలని శ్రీమతి గాంధి చేసిన ప్రకటన ప్రజాస్వామిక శక్తులకు విజయమని ఒరిస్సా శాసనసభలో మితవాద కమ్యూనిస్ట్ పక్షం నాయకుడు శ్రీ లోక్‌నాథ్ చౌధురి పేర్కొన్నారు.

ఇది సకాలంలో తీసుకున్న సాహసోపేత మైనదనీ, అవసరమని ఒరిస్సా ప్రదేశ్ కాంగ్రెస్‌సంఘం

(మిగతా 2వ పేజీలో

లోక్‌సభ ఎన్నికలకు రాష్ట్రంలో ఏర్పాట్లు

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

హైదరాబాదు, జనవరి 19: మార్చిలో లోక్‌సభకు ఎన్నికలు జరపదలచినట్లు ప్రధాని చేసిన ప్రకటనతో అప్పుడే రాష్ట్రప్రభుత్వం రాష్ట్రంలో ఎన్నికల నిర్వహణకు సర్వ సన్నద్ధం అవుతోంది.

రాష్ట్ర ప్రధాన ఎన్నికల నిర్వహణాధికారి, రెండవ కార్యదర్శి అయిన శ్రీ కె.భి.లాల్ ఈ సందర్భంలో తీసుకోవలసిన చర్యలను గూర్చి అధికారులతో చర్చలు జరుపుతున్నారు. బుధవారం మధ్యాహ్నం ఆయన బ్యాలట్‌పత్రాలు, ఎన్నికల అధికారులకు మార్గదర్శకసూత్రాల మొదలైన వాటి ప్రచురణ, తదితర విషయాలను గూర్చి ప్రింటింగ్, స్టేషనరీ శాఖ డైరెక్టర్‌తోను, ఇతర అధికారులతోను సంభాషణలు జరిపారు.

ఢిల్లీలో ఈ నెల 24వ తేదీన జరిగే రాష్ట్రాల ప్రధాన ఎన్నికల అధికారుల సమావేశంలో శ్రీ లాల్ పాల్గొంటారు. ఆయన 23వ తేదీన భక్కడినుంచి బయలుదేరతారు.

ఈ ఎన్నికలకు అయ్యే ఖర్చును గురించి అంచనాలు తయారవుతున్నాయి. 1975లో కొత్తగా ఓటర్ల సంఖ్య కొంత పెరిగిన విషయం తెలిసినదే. తత్ఫలితంగాపోలింగ్ కేంద్రాలు మొదలైనవి ఎక్కువకావలసిరావడంవల్ల ఖర్చుకూడా సహజంగానే పెరుగుతుంది. ఈ విషయాన్ని టివిగూర్చి ఇప్పుడు మదింపు చేస్తున్నారు.

రాష్ట్రంలో కొత్తగాచేర్చిన హనుమకొండ పార్లమెంటరీ నియోజకవర్గంతోసహా మొత్తం 42 నియోజకవర్గాలు ప్రస్తుతం ఉన్నాయి.

హైదరాబాదు, జనవరి 19 : ఆంధ్రప్రదేశ్ చేనేత పారిశ్రామిక సమ్యా ప్రధాన కార్యదర్శి శ్రీ గోళి వీరాంజనేయులు కేంద్ర వాణిజ్య మంత్రి శ్రీ డి. పి. చటోపాధ్యాయను కలుసుకుని చేనేత కార్మికుల సమస్యల పరిష్కారానికి, నూలు, రంగుల, రసాయనాల ధరల అదుపును గురించి విజ్ఞప్తి చేశారు.

లోక్‌సభఎన్నికల్లోకాంగ్రెస్‌కు రాష్ట్రంలో ఘన విజయం

ముఖ్యమంత్రి విశ్వాసం: బ్రహ్మానందరెడ్డి

పి. వి. నరసింహారావు పోటీచేసే అవకాశం

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

న్యూఢిల్లీ, జనవరి 19: లోక్‌సభకు జరుగనున్న ఎన్నికలలో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు పార్టీ అన్ని స్థానాలు గెలుచుకోగల ఉన్న సంపూర్ణ విశ్వాసాన్ని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని మొత్తం 42 స్థానాలకు కాంగ్రెసు పార్టీ పోటీ చేస్తుందని ఆయన చెప్పారు.

లోక్‌సభ ఎన్నికలకు కాంగ్రెసు అభ్యర్థుల జాబితాను ఖరారు చేసే విషయమై కాంగ్రెసు అధిష్ఠాన వర్గంతో చర్చించడానికి శ్రీ వెంగళరావు ఈ నెల 31 వ తేదీన గాని, ఫిబ్రవరి నెల మొదట్లో గాని న్యూఢిల్లీకి రావచ్చు.

మార్చి మూడవ వారంలో లోక్‌సభకు ఎన్నికలు జరపాలని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి తీసుకున్న నిర్ణయం పట్ల శ్రీవెంగళరావు హర్షం వెల్లడించారు. ఇది సమయోచితమైన నిర్ణయమని, ప్రజాస్వామికపద్ధతుల పట్ల ప్రధానమంత్రికి గల విశ్వాసాన్ని సందేహానికి తావు లేని విధంగా నిరూపిస్తూన్నదని ఆయన అన్నారు.

ఎన్నికల ప్రచారోద్యమంలో పాల్గొనేందుకు ఒకటి రెండు రోజుల ఆంధ్రప్రదేశ్‌లో పర్యటించవలసిందని శ్రీ వెంగళరావు ప్రధాన మంత్రి శ్రీమతి గాంధిని అర్థించారు. రెండు రోజులపాటు ఎన్నికల ప్రచారంలో పాల్గొనడానికి ఆంధ్రప్రదేశ్ వచ్చేందుకు శ్రీ సంజయ్ గాంధి అంగీకరించారు.

ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెసు పాలన ప్రజలకు పూర్తి సంతృప్తి కలిగించిందని ముఖ్యమంత్రి తెలిపారు. గత మూడు సంవత్సరాలలో సాధించిన రాజకీయ సుస్థిరత వల్ల రాష్ట్రం పారిశ్రామిక, ఆర్థిక రంగాలలో బాగా పురోగమించగలిగిందన్నారు. కాంగ్రెసు పార్టీ ఎన్నికల ప్రచారానికి ఇదంతా కూడా తోడ్పడుతుందని చెప్పారు.

ఇది ఇలా వుండగా దేశీయాంగమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి తమ స్వస్థలమైన గుంటూరు జిల్లాలో ఏదో ఒక పార్లమెంటరీ నియోజక వర్గం నుంచి లోక్‌సభకు పోటీ చేసే అవకాశం ఉన్నట్లు తెలిసింది.

శ్రీ బ్రహ్మానందరెడ్డి కేంద్ర మంత్రి వర్గంలో చేరిన దరిమిలా సుమారు రెండు సంవత్సరాల క్రితం రాజ్యసభకు ఎన్నికయ్యారు. మరోక ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు కాంగ్రెసు టిక్కెట్టు పై లోక్‌సభకు పోటీ చేసే అవకాశం కూడా లేక పోలేదు.

—:o:—

రెవిన్యూబోర్డు రద్దుకు కేంద్రం ఆమోదం

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

హైదరాబాదు, జనవరి 19: రెవిన్యూ బోర్డు రద్దును గూర్చి కేంద్రప్రభుత్వ ఆమోదం రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చింది. ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు యీ రాత్రి ఢిల్లీనుంచి తిరిగి వస్తున్నారు. రెవిన్యూ బోర్డు రద్దును గూర్చి త్వరలోనే ఒక ఆర్డినెన్సు ద్వారా ప్రకటన రాగలదని అధికార వర్గాల ద్వారా తెలుస్తున్నది.

ఈ 28 లోగా అభ్యర్థుల జాబితాలు:

పి. సి. సి. లకు కాంగ్రెస్ కార్యవర్గం సూచన

— వచ్చేనెల 2 నుంచి సి. ఇ. సి. సమావేశం

న్యూఢిల్లీ, జనవరి 19: లోక్‌సభకు జరుగనున్న ఎన్నికలలో పోటీ చేసే కాంగ్రెసు అభ్యర్థుల జాబితాలను ఖరారుచేయడానికి ఎ. ఐ. సి. సి. కి చెందిన కేంద్ర ఎన్నికల సంఘం ఫిబ్రవరి 2 వ తేదీనుంచి ఇక్కడ సమావేశమవుతుంది.

ఈ వ్యవహారమంతా ఫిబ్రవరి 12 వతేదీ నాటికి పూర్తికాగలదని భావిస్తున్నారు.

తమ తమ అభ్యర్థుల జాబితాలను జనవరి 28 వ తేదీ నాటికి అందజేయవలసిందని ప్రదేశ్ కాంగ్రెసు సంఘాలను కోరారు.

కాంగ్రెసు కార్యవర్గం నిన్న రాత్రి అత్యవసర సమావేశం జరిపి తీసుకున్న ఈ నిర్ణయాన్ని నేడు ప్రకటించారు.

ప్రదేశ్ ఎన్నికల సంఘాలు లేని రాష్ట్రాలలో పి. సి. సి. కార్యవర్గాలు ఎన్నికలసంఘాలుగా వ్యవహరించాలని కూడా కార్యవర్గం నిర్ణయించింది.

బొంబాయి, మహారాష్ట్ర పి. పి. సి. లు రెండూ విలీనం చెందే ప్రతిపాదన దృష్ట్యా రాష్ట్రానికి ఒక ఆడ్‌హాక్ సంఘం, ఒక ఆడ్‌హాక్ ప్రదేశ్ ఎన్నికల సంఘం ఏర్పాటు అవుతాయి.

జనవరి 25 న ఎ.ఐ.సి.సి. సమావేశం

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

హైదరాబాదు, జనవరి 19 : లోక్‌సభకు వచ్చే ఎన్నికలలో కాంగ్రెసుపెట్టే అభ్యర్థులను నిర్ణయించడానికి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ సంఘం జనవరి 25న గాంధిభవన్‌లో సమావేశం అవుతుందని ముఖ్యమంత్రి శ్రీ జలగంవెంగళరావు బుధవారం రాత్రి ఢిల్లీ నుంచి విమానంలో రాజధానికి తిరిగి వచ్చిన సందర్భంలో వారి బసలో పత్రికా ప్రతినిధులకు చెప్పారు. పార్లమెంటు రద్దు అయిందనీ, అందువల్ల ఆంధ్రప్రదేశ్ నుంచి లోక్‌సభకు ఉన్న 42 స్థానాలకు కాంగ్రెసు పోటీ చేసి, అన్ని స్థానాలను గెలుచగలదనీ కూడా ఆయన ఉద్ఘాటించారు.

ముఖ్యమంత్రి ఈ నెల 23వ తిరుపతి వెళ్లే కార్యక్రమాన్ని రద్దుచేసుకున్నారు. అఖిల భారత కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ దేవకాంత్ బారువా కార్యక్రమం కూడా వాయిదా పడింది.

ఇక్కడ కారాగారంలో పెట్టిన చాలామంది విడుదల చేయడం జరిగిందనీ, మిగతా వారిని కూడా దుదల చేయడం గురించి పరిశీలింపబడుతున్నదని ముఖ్యమంత్రి అన్నారు శాసనసభకు 1978 మార్చిలో ఎన్నికలు జరుగగలవన్నారు.

ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌కు ఇంతకు మునుపు 41 స్థానాలు ఉన్నాయి. కొత్త ఏర్పాటు ప్రకారం 42 అయినాయి. ఇప్పుడున్న 41లో కాంగ్రెసుకు 39, సి. పి. ఐ.కి 1, సి. పి. ఎంకి 1 ఉన్నాయి.

ముఖ్యమంత్రి రావడంతోనే మంత్రులు శ్రీ పి. నరసారెడ్డి, శ్రీ కృష్ణమూర్తి నాయుడు శ్రీ ఆవెంకటరెడ్డి, డా. దేవానందరావు, ప్రభృతులతో మాట్లాడారు. ఐ. జి. పి. శ్రీ కె. రామచంద్రారెడ్డి ముఖ్యమంత్రిని కలుసుకున్నవారిలో ఉన్నారు.

మార్చిలోఎన్నికలసమస్యపై ప్రతిపక్ష నాయకుల చర్చలు

న్యూఢిల్లీ, జనవరి 19: లోక్‌సభను రద్దు చేసి, మార్చి నెలలో ఎన్నికలు జరపాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల ఉత్పన్నమైన పరిస్థితి గూర్చి కమ్యూనిస్టేతర ప్రతిపక్షాల నాయకులు నేడు చర్చించారు.

కమ్యూనిస్టేతర ప్రతిపక్షాల విలీనం సమస్య కూడా నేడు చర్చకు వచ్చినట్లు తెలిసింది.

సమావేశానంతరం సంస్థా కాంగ్రెసు నాయకుడు శ్రీ మొరార్జీదేశాయ్ మాట్లాడుతూ, చర్చలు ఫలప్రదం కాగలవని తాము ఆశిస్తున్నామన్నారు.

ప్రతిపక్ష నాయకుల సమావేశం రేపు కూడా కొనసాగుతుంది. రేపటి చర్చలలో మరి కొందరు పాల్గొనగలరని భావిస్తున్నారు.

నేటి సమావేశానికి హాజరైన వారిలో శ్రీయుతులు అటల్‌బిహారీవాజపాయ్, ఎ. పి. త్యాగి [జనసంఘం], అశోక్‌మెహతా, ఎస్. ఎస్.మిశ్రా [సంస్థాకాంగ్రెసు], పీలూమోడి బిజూపట్నాయక్ [బి. ఎల్. డి.], మధు దండావతే, సమర్‌గుహ [సోషలిస్టు పార్టీ] ఉన్నారు.

ఇది ఇలా ఉండగా లోక్‌సభను రద్దుచేసి కొత్తగా ఎన్నికలు జరపాలని ప్రధాని చేసిన నిర్ణయం పట్ల నేడు మరి కొందరు రాజకీయ నాయకులు హర్ష వ్యక్తం చేశారు.

హిమాచల్ ప్రదేశ్, మధ్యప్రదేశ్, పంజాబ్ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, భారత కమ్యూనిస్ట్ పార్టీ అధ్యక్షుడు శ్రీ ఆర్. ఎస్. గవాయ్ హర్షం వెల్లడించినవారిలో ఉన్నారు.

యుక్తాయుక్తవివక్షణ చేసి, ఎన్నికలు ఎప్పుడు జరుపవలసింది నిర్ణయించే హక్కు ప్రధానమంత్రికి ఉన్నదనీ, అయితే జాతి శ్రేయస్సును దృష్టిలో ఉంచుకని, అందరికీ న్యాయం లభించే రీతిని నిర్ణయం చేయవలసి ఉంటుందనీ సంస్థా కాంగ్రెసు నాయకుడు శ్రీ మొరార్జీదేశాయ్ అన్నారు.

ఏది ఏమైనా వ్యవధి చాలా తక్కువగా ఉన్నదనీ, ప్రతిపక్షాలకు ఇది ప్రధాన ప్రతిబంధకం కాగలదనీ, ప్రధానమంత్రి తమ హక్కును మరింత న్యాయ సమ్మతంగా వినియోగించి ఉంటే బాగుండేదని ఆయన అభిప్రాయపడ్డారు.

అయినప్పటికీ పరిస్థితి ఎదుర్కొనవలసి ఉండని కూడా శ్రీ దేశాయ్ చెప్పారు.

కోటిమందిచే కుంభస్నానం ఒక ఆధునిక మహోద్భుతం

కుంభమేళా, జనవరి 19 : కోటిమంది పురుషులు, స్త్రీలు, బాలబాలికలు— మహాప్రవాహమై వచ్చి గంగా యమునా సరస్వతి సంగమంలో మనుని అమావాస్య కుంభస్నానములాచరించి పులకితులైనారు.

రవిచంద్రులు మకరరాశియందున్న ఆ తెల్లవారుఝామున ఈ మహాయాత్రికి నందో హోనికి ఆశీస్సులిస్తున్నట్లు, చిరుజల్లుపడింది. దుమ్ముధూళి అణగిపోయింది. ఆకాశనిర్మలమయింది. నక్షత్రాలు యథాపూర్వం మెరిసిపోయాయి.

సంగమతీరాన, గంగాయమునా స్థైకతాలలో వందల మీటర్ల పొడవున ఉన్న దృశ్యాలు అత్యద్భుతాలు. స్వతంత్రాచూస్తే తప్పనిమ్మశాస్త్రంగాని మహాద్భుతాలివి.

యాత్రికులు వందల వందల టీమల గుంపుల్లా రాత్రంతా వచ్చారు. వేల వేల తేనెటీగల్లా తీర్థస్థలియంతటా నంచలించి పోయినారు. లక్షల హంసలు జలకాలాడుతున్నట్లు నదీ స్నానాలలో భాసించారు.

12 శతాబ్దాలక్రితం ఆది శ. 8వ శతాబ్దంలో దక్షిణ భారతంలో ఆవిర్భవించిన నంబూద్రి బ్రాహ్మణోత్తముడు—ఆది శంకరులు— ఆరంభించారు కుంభమేళా మహాత్మ్యాలను.

ఈ 12 శతాబ్దాలలో దానికి లభించిన ఆదరణ బహుశా ఆదిశంకరులే స్వప్నమందైనా ఊహించి ఉండరేమో. స్నానానికి వచ్చే యాత్రికులలో ఎందరికో ఆయన పేరైనా తెలియక పోయినా, ఈ మహా తీర్థం ఇంతగా జరుగుతున్నదంటే అందలి ధార్మిక ప్రబోధనం ఎంతటిదో స్పష్టమవుతుంది. బ్రహ్మాండంగా యాత్రికులు తరలివచ్చి స్నానాలు ముగించుకువెళ్ళిపోయిన తీరు విద్యుత్తు, ఎలెక్ట్రానిక్స్ హిందూత్వ సేవలకు వినియోగించడం ద్వారా జరిగిన ఆదునిక మహోద్భుతం.

లక్షల సంఖ్యలో యాత్రికులు చెలిపిన జన్ రిక్షాల్లో కూడిన ట్రాఫిక్‌కంట్రోల్ వ్యవస్థ సాయంతో స్థానఘట్టానికి నడిపించబడ్డారు. తిరుగు దెంటనెంటనే స్వస్థానాలకు తరలింపబడ్డారు. అధికారుల ద్వారా నిరంతరంవారికి సూచన అందుబాటులోనుండి చంద్రులమయిన కాంతి విద్యుత్తు ఫ్లడ్‌లైట్ల వెలుగులో వారు స్నానాదికాలు నిర్వహించుకున్నారు.

అత్యవసరపరిస్థితి సడలింపు: ప్రధాని పునరుద్ఘాటన

న్యూఢిల్లీ, జనవరి 19 : నిబంధనల రాజకీయ కార్యకలాపాల అనుమతించడానికి వీలుగా అత్యవసర పరిస్థితినిబంధనలు సడలిస్తామని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేడు పునరుద్ఘాటించారు.

ఇంటివద్ద ఉస్మానియా విశ్వవిద్యాలయం జర్నలిజం విద్యార్థులనుద్దేశించి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ప్రసంగిస్తూ ఈ పునరుద్ఘాటన చేశారు.

అల్లకల్లోలం, క్రమశిక్షణా రాహిత్యం ఉండే పాతకాలపు, పరిస్థితులు తిరిగి వచ్చేది లేదని ప్రధాని స్పష్టం చేశారు.

భారతీయ జర్నలిజం పట్టిన రాజకీయాల బాధలో దేశంలోని పరిస్థితుల సౌమ్యతగ్గులు తెలుండా చూడవలసి వస్తోంది.

ప్రజలలో సానుకూల ప్రచారం చేయడానికి పత్రికలు వంతగానో కృషి చేయవచ్చునని ప్రధాని అన్నారు.

పత్రికా ప్రతినిధులు పొరుబాటుగాను, జర్నలిస్టులుగాను రెండు పాత్రలు నిర్వహించవలసి ఉంటుంది. ఆశ విశ్వాసాలను నెరవేర్చే బాధ్యతను పత్రికలు ఎన్నడూ విస్మరించవాడు.

మంచి జర్నలిస్టు సత్యదేవుడు చేసేవాడు. అని ప్రధాని అన్నారు.

మహిళల సాంఘిక సమస్య భారతీయ పత్రికలు వెలుగులోకి తేవడం లేదన్నారు. మహిళల సమస్యలకు సంబంధించిన వార్తలను వ్యాసాలను పత్రికలు ప్రచురించాలన్నారు.

ఎన్నికల సందర్భంగా ప్రతిపక్షాల కర్తవ్యం: శ్రీ జయప్రకాశ్

పాట్నా, జనవరి 19: మార్చిలో లోక్‌సభకు ఎన్నికలు జరుపాలన్న ప్రధాని ప్రకటనను శ్రీ జయప్రకాశ్‌నారాయణ హర్షం వ్యక్తపరచారు.

ప్రతిపక్షాలు వారు కలసి కట్టుగా వ్యవహరిస్తూ ఒక పార్టీగా ఎన్నికలలో పోటీ చేయగలన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తపరచారు.

ప్రతిపక్షాలన్ని ఒక్కటిగా రూపొందితే దానికి తప్పక తమ ఆశీర్వాదం లభించగలదని, అలా అని పక్షంలో ఎన్నికల నుంచి తాము దూరంగా ఉండవలసి వస్తుందని శ్రీ జయప్రకాశ్ అన్నారు.

ముఖ్యమైనదైన ఈ కర్తవ్యపై ప్రతిపక్షాలు నాలు కాలాన్ని వ్యర్థం చేశాయి. నా అభ్యర్థన పై బొంబాయిలో సమావేశం జరిపినప్పుడయినా కనీసం ఎంపత్సరం క్రితమైనా యీ పనిని వారు చే

MEDICAL

హోమియోపాతిక్ డాక్టర్ రిజిస్ట్రేషన్‌కు దరఖాస్తు చేయండి. వివరములకు:
Board of Homeopathic Practitioners, Punjab Fazilka (Punjab)

బహిరంగ వేలము

పుక్రాజుగర్మకుండ్ జిన్&కో.ప్రైవేట్ లిమిటెడ్, పి.బి.ఎల్. నెం. 9/సి.జి.ఆర్./674/66, పోస్టాఫీసు రోడ్డు, రేణిగుంట వారి తాలూకా కాలపరిమితి తీరిపోయినప్పటికి విడిపించని వస్త్రాల వేలం కేటలాగులో వివరించిన ప్రకారం 27.1.77 ఉ.గం.10 లనుండి 4/66 పోస్టాఫీసు రోడ్డు రేణిగుంటలో బహిరంగంగా వేలం చేయబడును గనుక: ఆంధ్ర ప్రదేశ్ నేస్తకారు చైతన్యులు పొదుపు లేనివ్యవసాయకూలీలు, చేనివృత్తులవార అక్టు 25/1976, ఋణవిమోచన చట్టం పరిధిలోనున్న ఆసాములు తగు నిదర్శనము చూపినయెడల వారి వస్త్రాలు వేలమునందు మినహాయించబడును.
కె. వి. రామకృష్ణారావు. గుంటూరు, ప్రకాశము, నెల్లూరు, చిత్తూరు జిల్లాల ప్రభుత్వం అనుమతించిన వేలముదారు.
11/355. బి, నంతపేట, నెల్లూరు

కావలెను

అప్రి. కలిగి, విడాకులు పొంది ప్రస్తుతము అమెరికాలో పాయిలు 30,000 డాలర్లు జీతం తెచ్చుకుంటున్న 29 ఏళ్ల ఎం. బి. బి. ఎస్., డి.సి.హెచ్. డాక్టర్‌కు ఆంధ్ర ఆర్య వైశ్య గ్రాడ్యుయేట్ అయిన దక్కని 25 సం. రాలలోపు ఎయిమ్సు కల యువతి కావలెను.
బాక్సు నెం. 337 కేర్ ఆంధ్రపత్రిక, గాంధినగర్, విజయవాడ—3 కు వ్రాయండి.

బహిరంగ వేలము

జవారిలాల్ శాంతిలాల్ పాస్ట్ బోకర్ పోస్టాఫీసు రోడ్డు, రేణిగుంట. వారి తాలూకు కాలపరిమితి తీరిపోయినప్పటికి విడిపించని వస్త్రాల వేలం కేటలాగులో వివరించిన ప్రకారం 27.1.77 ఉ.గం.10 లనుండి 4/66 పోస్టాఫీసు రోడ్డు రేణిగుంటలో బహిరంగంగా వేలం చేయబడును గనుక: ఆంధ్ర ప్రదేశ్ నేస్తకారు చైతన్యులు పొదుపు లేనివ్యవసాయకూలీలు, చేనివృత్తులవార అక్టు 25/1976, ఋణవిమోచన చట్టం పరిధిలోనున్న ఆసాములు తగు నిదర్శనము చూపినయెడల వారి వస్త్రాలు వేలమునందు మినహాయించబడును.
కె. వి. రామకృష్ణారావు. గుంటూరు, ప్రకాశము, నెల్లూరు, చిత్తూరు జిల్లాల ప్రభుత్వం అనుమతించిన వేలముదారు.
11/353. బి, నంతపేట, నెల్లూరు.

రాష్ట్రంలో 4 లక్షల ఎకరాల మిగులు భూమి: రెవిన్యూమంత్రి ప్రకటన

హైదరాబాద్, జనవరి 19: కనీసం ఐదు ఎకరాల మిగులు భూమి ప్రతి ఆంధ్ర ప్రదేశ్‌లో దాదాపు అయిదు 4.39 లక్షల ఎకరాలలోను ప్రత్యేక ట్రిబ్యునల్స్ 3.01 లక్షల కేసులను పరిష్కరించాయి. ఇందులో 31 డిసెంబరు 31న తేదీనాటికి రాష్ట్రంలో సుమారు 3.3 లక్షల హెక్టార్ల మిగులు భూమి దొరుకుతుంది.

రాష్ట్ర రెవిన్యూ మంత్రి శ్రీ పి. నరసారెడ్డి నేడు విలేకరులతో విస్తృత విజ్ఞప్తిలో పరిశీలన పూర్తయ్యాక చట్టం ప్రకారం నాలుగు లక్షల హెక్టార్ల మిగులు భూమి తేలగలదని చెప్పారు.

ఇంతవరకు తేలిన మిగులు భూమిలో 50 వేల హెక్టార్ల భూమిని భూమి లేని పేదలకు పంచడానికి ప్రభుత్వం స్వాధీనం చేసుకొందన్నారు.

రాష్ట్రంలో భూసంస్కరణల అమలులో సాధించిన అభివృద్ధిని శ్రీ నరసారెడ్డి వివరిస్తూ, డిక్లరేషన్ల పరిశీలనకు 93 ట్రిబ్యూనల్సు ఏర్పాటుచేశామని, ఈ పరిశీలనకు 317 మంది ఉద్యోగులను నియమించామని చెప్పారు. 11 ట్రిబ్యూనల్స్ మే నూర్చి కాలపరిమితి వల్ల ఎన్నో ఉత్తర్వులు జారీ చేశారు.

రష్యా పర్యటనకు అబిదాకు ఆహ్వానం

న్యూఢిల్లీ, జనవరి 19: 1977 వ సంవత్సరం, రేనిరాలయ్య ప్రతిపాదించిన ప్రకారం పనిచేయడానికి ప్రతిపాదించిన ఆహ్వానం మేరకు ఆయన అబ్దుల్ అబిద్‌ను అహ్వానించింది.

రష్యా ప్రజల జీవితాన్ని గూర్చి, అక్కడ మహిళల విద్య, సంస్కృతిని గురించి గూర్చి స్వయంగా తెలుసుకోవడానికి రష్యాను సందర్శించవలసిందిగా ఆమెను అహ్వానించడం జరిగింది.

బేగం అబిదా అహ్మద్ ఈ అహ్వానాన్ని ఆమోదించారు. రష్యన్ అధికారులతో కలసి సంప్రతించి ఆమె పర్యటనకు తేదీని నిర్ణయిస్తారు.

రష్యాతో ఆయుధ పోటీకి అమెరికా కృత నిశ్చయం

వాషింగ్‌టన్, జనవరి 19: రష్యా సైనిక బలాన్ని మించి పోవాలన్న లక్ష్యంతో అమెరికా వచ్చే అయిదేళ్లలో 1500 కోట్ల డాలర్లు ఆయుధోత్పత్తికోసం ఖర్చుచేయగలదని రక్షణ మంత్రి రోనాల్డ్‌రమ్స్ ఫీల్డ్ అమెరికన్ కాంగ్రెస్‌కు సమర్పించిన వార్షిక నివేదికలో తెలియ జేశారు.

ఈ నివేదికలో ఇంకా యిలా పేర్కొన్నారు "రష్యా సైనిక వ్యయం విపరీతంగా పెరిగింది. రష్యా ముందుగా అమెరికాపై దాడి చేస్తే దాన్ని అణ్వస్త్రాలతో అమెరికా త్రిప్పికొట్టినప్పుడు ఆత్మరక్షణకు ఏ ఆయుధాలను ఉపయోగించాలన్న విషయమై రష్యన్లు బాగా పరిశీలించారు. అరకంలయుధాలను పెద్దయెత్తున తయారుచేస్తున్న విషయాన్నే అమెరికా ఆరుమాసాలనాడే గుర్తించింది.

అమెరికా ప్రతిఘటనశక్తిని తట్టుకునే విధంగా రష్యా ఆయుధాలను తయారుచేయగలదని గమనించిరాబట్టనే అమెరికన్లు ఏదైతే ఆయుధోత్పత్తి కోసం పంచవర్ష ప్రణాళికను రూపొందించుకున్నారు.

అణ్వస్త్ర రాకెట్లను అభివృద్ధి చేయడానికి 1500 కోట్ల డాలరు కేటాయించబడినవి. వీటివల్ల అమెరికా ఎదురుదాడి శక్తి పెరుగుతుంది. ఈ కార్యక్రమం 1978 నాటికి ఉద్ధృతతకు చేరాలని భావిస్తున్నాము.

ప్రస్తుతానికి అమెరికా, రష్యా అణ్వస్త్రాలు దాదాపు సమాన స్థాయిలోనేవున్నాయి.

వాల్సా సంధి రాజ్యాలు పశ్చిమ బలోపేతాన్ని దాడి చేస్తే దాన్ని త్రిప్పికొట్టగలిగే శక్తి సామర్థ్యాలు 'నాటో' బలాలకు వుంది.

1978 ఆర్థిక సంవత్సరంలో రక్షణ వద్దుకు 12301 కోట్ల డాలర్లు కేటాయించారు. అణ్వస్త్ర రాకెట్ల రంగానికి మాత్రం 1500 కోట్ల డాలర్లు కేటాయించారు.

ముదాసు నగల వ్యాపారుల సంఘం

మద్రాసు, జనవరి 19: మద్రాసు, నగల, వజ్రాల వ్యాపారులు సంఘానికి అధ్యక్షులుగా శ్రీ దామోదర్ సంపత్‌రాయ్, ఉపాధ్యక్షులుగా శ్రీ పి. సోమసుందరం, గౌరవ కార్యదర్శులుగా శ్రీ పి. సూరజ్, గౌరవ కోశాధికారిగా శ్రీ చమన్‌లాల్ మురిలంగ ఎన్నికయినారు.

ప్రధాని నిర్ణయం: నాయకుల హర్షం

(1వ పేజీ తరువాయి)

అధ్యక్షుడు శ్రీ చింతామణిజినాపేర్కొన్నారు.

ఎన్. జి. గోరే హర్షం

పూనా, జనవరి 19: లోక్‌సభకు ఎన్నికలు జరుగుతాయని ప్రకటన వచ్చినందున ప్రతిపక్షాల కలయిక కార్యక్రమం సత్వరంగా ప్రతిపక్షాల వారు జరుపాలని సోషలిస్టు పార్టీ నాయకుడు శ్రీ ఎన్. జి. గోరే నేడు పేర్కొన్నారు.

ఎన్నికలకు యిచ్చిన వ్యవధి చాలదని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రస్తుత అత్యవసర పరిస్థితిని నడిపించే ప్రభుత్వం ఎట్టి చర్యనయినా సంతోషంగా స్వీకరిస్తామని అన్నారు.

రిపబ్లికన్ పార్టీ

న్యూఢిల్లీ, జనవరి 19: లోక్‌సభ ఎన్నికలు మార్చిలో నిర్వహించాలన్న ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నిర్ణయానికి రిపబ్లికన్ పార్టీ హర్షం వ్యక్తపరచింది.

పార్టీ అధ్యక్షుడు శ్రీ ఆర్. ఎస్. గవై ప్రధానిని అభినందించారు.

మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి

న్యూఢిల్లీ, జనవరి 19: ప్రధాని ప్రకటనకు మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ శ్యామాచరణ్ శుక్లా హర్షం వ్యక్తపరచారు. సకాలంలో పరిపాలన నిర్వహణం శ్రీమతి ఇందిరాగాంధి తీసుకోగలరని మరొక వర్యాయం విరూపితమైనదన్నారు.

భారత్ ఎగుమతి వాణిజ్యం తగ్గుదల

న్యూఢిల్లీ, జనవరి 19: భారత్ ఎగుమతి వాణిజ్యం దెబ్బతిన్నది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మొదటి ఎనిమిది మాసాలలోను [ఏప్రిల్—నవంబరు] ఎగుమతి వాణిజ్యంలో రు. 40 కోట్లు లోటు ఏర్పడింది.

గత ఏడాది ఏప్రిల్—నవంబరు మాసాల మధ్యకాలంలో ఎగుమతులు రు. 3105.46 కోట్ల విలువగలవి జరిగాయి. కాగా దిగుమతులు 3145.55 కోట్ల విలువగలవి జరిగాయి.

గత ఏడాది అక్టోబరు వరకు ఎగుమతి దిగుమతుల రంగంలో మనదేశం కొంత మేరకు సమతూకాన్ని నిలబెట్టగలిగింది. 1976—77 ఉత్తరార్థ భాగంలో దిగుమతుల విధానాన్ని సడలించవలసిన్నట్లు దిగుమతులు పెరగవచ్చునని కేంద్ర వాణిజ్య మంత్రిత్వశాఖ భావించింది.

గత నవంబరులో అత్యధికంగా దిగుమతులు జరిగాయి. వాటి విలువ రు. 427.15 కోట్లు. ఆ విధంగా ఎగుమతులకు, దిగుమతులకు మధ్య తేడా రు. 106 కోట్లు అని తేలింది.

—:o:—

వ్యవసాయాధార వృత్తుల్లో వున్న షెడ్యూలు కులాలకు సబ్సిడీ

విశాఖపట్నం, జనవరి 19: వ్యవసాయాధార కార్యక్రమాలలో నిమగ్నులయివున్న షెడ్యూల్డ్ కులాల వారికి, వెనుకబడిన తరగతుల వారికి, ఇతర బలహీన వర్గాలవారికి సబ్సిడీలను సంజారు చేయడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ వర్గాలవారి ఆర్థిక పరిస్థితులను మరింత పరపడానికి, ఉత్పత్తిని అధికం చేయడానికి ప్రభుత్వం ఈ నర్య తీసుకున్నది.

ఇంతవరకు ఈ వర్గాలవారికి ఋణాలు రూపంలో వివిధ ఆర్థిక సహాయ సంస్థల నుంచి, బ్యాంకులనుంచి సహాయం అభిస్తోంది. ఇప్పుడు అలాగాకుండా 25 శాతం సబ్సిడీ వారికి లభిస్తారు. దీనిని వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి విశాఖ జిల్లాలో అమలు జరపనున్నారు.

ఏజెంట్లు కావలెను

ఈ క్రింది పూర్తి ఆంధ్రప్రభ దినపత్రిక, సచిత్రవారపత్రిక మరియు భారతదేశం వారి స్వంత బాధ్యతపై విక్రయించుటకు మ్యూన్ కెండర్సు కావలయును.

ఊరు		జిల్లా
వాగల్లు	—	పశ్చిమ గోదావరి
పీవకడియ	—	"
కామారు	—	"
ద్వారకాతిరుమల	—	"

మేనేజరు,
ఆంధ్రపత్రిక.

నిమ్నజాతులవారిపై అత్యాచారాలు: కారణాల దర్యాప్తుకు గవర్నర్ సూచన

భీమవరం, జనవరి 19: షెడ్యూల్డ్ కాస్ట్స్ సంస్థేమ సంఘాలు నిమ్నజాతులపై ఎందుకు అఘాయిత్యాలు జరుగుతున్నాయో తెలుసుకొని, వాటిని రూపుమాపుటకై కంకణం కట్టుకోవాలని ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ ఆర్, డి. భండారే రెండు రోజుల భీమవరం తాలూకా షెడ్యూల్డ్‌కాస్ట్స్ సంస్థేమ సంఘం సమావేశంలో అన్నారు.

తొలుత గవర్నర్ శ్రీ అంబేద్కర్ శిలా విగ్రహాన్ని ఆవిష్కరించారు.

గవర్నరు తమ ప్రసంగంలో షెడ్యూల్డ్ కాస్ట్స్ వారు ఇతరులు శ్రీ అంబేద్కర్ ప్రభోధాలను వారి సూక్తులను బాగానుబిని కుంటుతూ నిర్మాణాలను పాటుపడుతూ ప్రధాని ఇందిరాగాంధి 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమాన్ని శ్రీ సంజయ్‌గాంధి పదసూత్రాల సభకనుగుణంగా పాటించవలసి అన్నారు.

ఇప్పుడు ఇరవై కులాలలో చాలా మార్పు వస్తోంది అని చెబుతూ నిమ్నజాతులు తమ ఉనికిని ధారపోసిన శ్రీ అంబేద్కర్ చెప్పిన శ్రీ గవర్నర్ కొనియాడారు.

అంబేద్కర్‌లో రాసు కలసి నివేశాలు చదువుతూ తాను —ఎదుట— లేనివారు పత్రికలు సమీపించినవి ప్రజలు దాటిని బైబిలూ భావించాలని అన్నారు. శ్రీ అంబేద్కర్ ప్రధాన సూత్రమైన కులతత్వ నిర్మూలనే శ్రీ సంజయ్‌గాంధి కూడా చేపట్టినారనిలన్నారు.

ప్రధాన మంత్రి 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమాన్ని షెడ్యూల్డ్ కాస్ట్స్ వారం దరు తప్పక పాటించాలని కోరారు.

రానున్న ఎన్నికలలో ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి 20 సూత్రాల పథకము పాటించే వారిని కుల నిర్మూలనకు పాటు పడేవారిని ఎన్నుకోవాలని షెడ్యూల్డ్ కాస్ట్స్ వారికి విజ్ఞప్తి చేశారు.

అనంతరం శ్రీ భండారే అంబేద్కర్ శిలావిగ్రహాన్ని చెక్కిన శ్రీ రత్నవేడయార్‌కు పతకాన్ని ప్రదానం చేశారు. తదనంతరం గవర్నర్ 49 మంది షెడ్యూల్డ్‌కాస్ట్స్ వారికి ఇళ్ల స్థలాలను 51 మందికి భూమి పట్టాలను పంపిణీ చేశారు.

సభలో ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సుబ్బయ్య మంత్రి శ్రీ కె. నారాయణ స్వామి ఎం. ఎల్. సి. సదాశివ్ శ్రీ ప్రభృతులు ప్రసంగించారు.

సభకు ఆంధ్రప్రదేశ్ జిల్లా కలెక్టర్ సభ్యులు శ్రీ టి. ఎం. నారాయణ అధ్యక్షత వహించారు. భీమవరం తాలూకా షెడ్యూల్డ్ కాస్ట్స్ సంక్షేమ సంఘాధ్యక్షులు శ్రీ సి. సంబయ్య స్వాగతం పలికారు.
(సమ)

మూడవ క్రికెట్ టెస్టులో భారత్ ఘోర పరాజయం

[illegible]

National Mineral Development Corporation Limited
(A SUBSIDIARY OF THE STEEL AUTHORITY OF INDIA LIMITED)

ముఖరంజాహి రోడ్, హైదరాబాద్-500001.

టెండరు నోటీసు

ఆర్ & డి కాంపెక్స్ యొక్క కెమికల్ లాబొరేటరీ, పుష్పల్ సకుగాను ఫ్యూమ్ ఎగ్జాస్ట్ సిస్టమ్ నిర్మించుట

ఈ దిగువ తెల్పిన పనులను నిర్వహించుటకుగాను సీలు చేయబడ్డ స్పెషల్ కెవరు పనులలో ఆసక్తిగల కాంట్రాక్టర్ల నుండి సీలు చేసిన బిడ్ లను టెండర్లు ది జనరల్ మేనేజర్ (ప్రాజెక్ట్ డెవలప్‌మెంట్), వారు కోరుచున్నారు. టెండర్లను జనరల్ మేనేజర్ పిడి నేషనల్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్, ముఖరంజాహి రోడ్, హైదరాబాదు—500001 వారికి ది 15-2-1977 నాడు మధ్యాహ్నం 3 గం. లకు చేరునట్లుగా పంపవలెను. సదరు టెండరు అదేదినమున సాయంత్రం 4 గంటలకు హాజరు గాగల టెండరుదారుల సమక్షములో తెరువబడును.

పని నెం.	పని పేరు	అంచనా విలువ రూపాయలలో	ధరావతు సొమ్ము రూ.	పని పూర్తికి కాల పరిమితి	టెండరు బిడ్డు
1.	పివిసి పిట్టులుండి నిర్మించబడిన డక్ టింగ్ మరియు చిమ్నీలోపాటు, డ్రైవ్ మోటార్‌తో 2 సెంట్రిఫ్యూగల్ బ్లోవర్స్, డాం పిర్ వాల్సును, నిర్మాణములోపాటు పూర్తి ఫ్యూమ్ ఎగ్జాస్ట్ సిస్టమ్‌కు డిజైన్ చేయుట, ఫ్యాబ్రికేషన్, పిస్లే మరియు నిర్మించుట.	రు. 30,000	రు. 150	ఒక నెం	రు. 10

టెండరు డాక్యుమెంట్లు అకౌంట్స్ ఆఫీసర్ (క్యాష్), నేషనల్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్, హైదరాబాదు—500001 వారి కార్యాలయమునుండి ది. 1.2.77 నుండి పొందవచ్చును. టెండర్లు 15.2.1977 నాడు అమ్మబడవు.

టెండరు పై సీలు వేసిన కవర్లలో దాఖలు పరుచు కవరుపై పని పేరు మరియు తెరువ దు తేది స్పష్టముగా వ్రాయవలెను. మరియు టెండరుదారు ధరావతు సొమ్ముకు సంబంధించి జనరల్ మేనేజర్ (పిడి.) ఎన్. ఎమ్. డి. సి. లిమిటెడ్, ముకరంజాహి రోడ్, హైదరాబాదు వారి పేర్న పొందిన డిమాండ్ డ్రాఫ్ట్ ను ఇచ్చిన తరువాతనే టెండరును టెండరు బాక్సులో వేయుటకు అనుమతింపబడెదరు. ధరావతు సొమ్ము డిపాజిట్ రసీదును దాఖలు పరచిన టెండరును టెండరు బాక్సులో వేయుటకు అనుమతి ఇవ్వబడదు. చెక్కులు అంగీకరింపబడవు.

ఏ కారణమైనను తెలుపకుండగనే ఏదేని లేక అన్ని టెండర్లను అంగీకరించుటకు లేదా నిరాకరించు హక్కును నేషనల్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ రిజర్వ్ చేసి యున్నది.

(సం) జి. వి. సుబ్రమణ్యం,
జనరల్ మేనేజర్ (పిడి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
భారీ ప్రాజెక్టుల శాఖ
ఎగ్జిక్యూటివ్ ఇంజినీరువారి కార్యాలయం, ఎన్. ఎస్. సి డివిజన్-2, కురిచేడు
దర్శి తాలూకా, ప్రకాశం జిల్లా

టెండరు నోటీసు నెం. 13 76-77 తేది 10-1-77

1. ఈ దిగువ పేర్కొన్న పనులకు సీలుచేసిన టెండర్లు ఆయా తరగతుల రిజిస్టర్డు కాంట్రాక్టర్ల నుండి, నాగార్జునసాగర్ కెనాల్సు డివిజన్—2 ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు గారిచే కురిచేడులో వారి ఆఫీసు నందు ది. 18-2-77 సాయంత్రము 4 గంటల వరకు దీసికొనబడి అదే రోజు సాయంత్రం 4-30 గంటలకు, నాగార్జునసాగర్ కెనాల్సు డివిజన్—2, కురిచేడు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వారిచే తెరువబడును.

క్ర.నెం.	పని పేరు	కాంట్రాక్టు విలువ	ధరావతు సొమ్ము	కాంట్రాక్టు కాలపరిమితి	టెండరు షెడ్యూల్ అరీదు అమ్మక. పన్నులోపాటు	టెండరు పెట్టుటకు అర్హులైన కాంట్రాక్టర్లు
1	2	3	4	5	6	7
1.	నాగార్జునసాగర్ కాలువల కాలని కురిచేడులో శాశ్వతపు క్వార్టర్స్ ఆఫీసు నిర్మాణము.	రె.టు	700	4 నెలలు	రూ.పై, 10—50	తరువాత పేజీలో
2.	—డిటో—	రె.టు	700	డిటో	10—50	
3.	—డిటో—	రె.టు	700	డిటో	10—50	
4.	—డిటో—	రె.టు	700	డిటో	10—50	
5.	నాగార్జునసాగర్ కాలువల కాలని కురిచేడులో 4 శాశ్వతపు క్వార్టర్స్ నిర్మాణము.	రె.టు	700	డిటో	10—50	
6.	—డిటో—	రె.టు	700	డిటో	10—50	
7.	—డిటో—	రె.టు	700	డిటో	10—50	
8.	—డిటో—	రె.టు	700	డిటో	10—50	
9.	—డిటో—	రె.టు	700	డిటో	10—50	
10.	—డిటో—	రె.టు	700	డిటో	10—50	
11.	—డిటో—	రె.టు	700	డిటో	10—50	
12.	—డిటో—	రె.టు	700	డిటో	10—50	
13.	—డిటో—	రె.టు	700	డిటో	10—50	
14.	—డిటో—	రె.టు	700	డిటో	10—50	
15.	నాగార్జునసాగర్ కాలువల కాలని కురిచేడులో 2 శాశ్వతపు క్వార్టర్స్ నిర్మాణము.	రె.టు	700	డిటో	10—50	
16.	నాగార్జునసాగర్ కాలువల కాలని కురిచేడులో 2 డబ్బాలు శాశ్వతపు క్వార్టర్స్ నిర్మాణము.	రె.టు	700	డిటో	10—50	

2. పనులకు అవసరమైన కాలము నకు ఇంకను గల నిధి రు. 50,000 లంప్సం డిపాజిట్ చేసి నిర్ణీతమయిన టెండరు ఫారమును పొందవచ్చును. టెండరు ఫారములు ఇచ్చుటకు ఒక్కొక్క సెట్టుకు అమ్మకం విలువతో సహా పైన తెలిపిన విధంగా చెల్లించి పొందవచ్చును. టెండరు ఫారములు ఇచ్చిన తరువాత గాని, లేదా అంగీకరించబడిన టెండరులో గాని చెల్లించి సదరు ధరావతు సొమ్ము, మరియు పనులు జరుగుచుండు వరకు ఉంచబడును. టెండరు ఫారములు అరీదు ఎట్టి సబ్సిడీలకు లోబడి వాడ వచ్చుబడదు.
3. టెండరు ఫారములు ఇచ్చుటకు ది 5—2—77 రోజు ఈ ఆఫీసు చేరవలెను. పై తేది తరువాత చేరిన దరఖాస్తులు పరిగణనలో తీసుకోబడవు. టెండరు ఫారములు ది 9—2—77 నుండి 11—2—77వరకు టెండరు ఫారముల అమ్మకము ఉండును. టెండరు ఫారములు ది 11—2—77 సాయంత్రము గం. 5 గంటల తరువాత అంగీకరించబడవు.
4. ఏ టెండరునైనా లేక అన్ని టెండర్లను అంగీకరించుటకు లేదా నిరాకరించు హక్కును నాగార్జునసాగర్ కెనాల్సు డివిజన్—2, కురిచేడు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వారు కలిగి ఉన్నారు.

(సం.) ఎస్ శేషపాణి,
ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు,
నాగార్జునసాగర్ కెనాల్సు డివిజన్—2, కురిచేడు.
దర్శి తాలూకా, ప్రకాశం జిల్లా.
స్థలము: కురిచేడు,
తేది 10—1—77

ఆంధ్రప్రదేశ్ సేట్ ఎలెక్ట్రిసిటీ బోర్డు

స్పెసిఫికేషన్ No. APT 1/77 & APT 2/77

ఈ దిగువ ప్రతి స్పెసిఫికేషన్ కొదుటగా తెల్పియున్న వరికరములను టెండర్లు చేయుటకుగాను సీలుచేసిన టెండర్లు ట్రస్టీ సీటులో అసిస్టెంట్ సెక్రటరీ [స్టోర్సు సూపరింటెండెంట్] ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డు, 2వ అంతస్తు, విద్యుత్ సౌధ, హైదరాబాదు—500049 వారికి క్రింది స్పెసిఫికేషన్ కొదుటగా తెల్పియున్న తేదీలనాడు మధ్యాహ్నం 2 గం. ల వరకు [ఐ. ఎస్. టి.] అందుకొనబడునట్లుగా కోరబడుచున్నవి.

వరుస నెం.	స్పెసిఫికేషన్ నెం.	వరికరములు	ఒక్కొక్క స్పెసిఫికేషను ఖరీదు రూ.	టెండర్లు అంది కొనబడు ఆఖరి తేది
1.	APT 1/77	220 KV C.V.Ts	30/—	19.2.1977
2.	APT 2/77	220 KV Potential Trans ormers	30/—	25.2.1977

పైన తెల్పియున్న స్పెసిఫికేషను ఖరీదును హైదరాబాదులో చెల్లించబడినట్లుగా పే ఆఫీసర్, ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డు, విద్యుత్ సౌధ, హైదరాబాదు—500049 వారి పేర్న క్రాసు చేయబడిన డిమాండ్ డ్రాఫ్ట్‌ను పొంది దాఖలుపరుస్తూ స్పెసిఫికేషన్ కాపీలను ఈ క్రింది సంతకము దారుని ఆఫీసులో గల రూమ్ నంబరు 312 నుండి పొందవచ్చును. ఏ ఇతర విధములైన సమాచారం చెల్లింపు పద్ధతి అంగీకరించబడదు. స్పెసిఫికేషన్ కొనుగోలు చేసిన టెండర్లు మాత్రమే రేట్లు కోట్ చేయవలెను. ఒకసారి చెల్లించిన రుసుము ఎట్టి పరిస్థితులలోను వాపసు ఇవ్వబడదు.

మా పరింటెండింగ్ ఇంజనీర్
టెక్నికల్ (ఎలక్ట్రికల్ ప్రొక్యుర్మెంట్)

ఫోన్: 30506
ఎక్స్‌టెన్షన్ 251
తంతి: 'SEIEC
విద్యుత్ సౌధ, హైదరాబాదు- 500049
L.O. No 98/77-1

టెండరు నోటీసు

ఆంధ్రప్రదేశ్ సేట్ ఎలక్ట్రిసిటీ బోర్డు

నాగార్జునసాగర్ హైడో ఎలెక్ట్రిక్ స్కీము

ఫస్టు స్టేజి (1×110 ఎం డబ్ల్యు. యూనిట్)

స్పెసిఫికేషన్ నెం. APT 3/77

మార్షలింగ్ పెట్టెలు మరియు జంక్షన్ పెట్టెలు

సప్లయి చేయుట కొరకు

నాగార్జునసాగర్ హైడో పవర్ ప్రాజెక్టుకు గాను డిజైను తయారు చేయుటకు, అమర్చి, పంపే ముందు తనిఖీ చేయుట మరియు మార్షలింగ్ పెట్టెలు మరియు జంక్షన్ పెట్టెలను డెలివరీ చేయుటకు సీలుచేసిన టెండర్లు, ట్రస్టీ సీటులో అసిస్టెంట్ సెక్రటరీ, [స్టోర్సు] ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డు, రూమ్ నెం. 254, విద్యుత్ సౌధ, హైదరాబాదు—500049 వారిచే తేది. 15-2-77 నాడు మధ్యాహ్నం 2 గంటలకు ముందుగా చేరునట్లు కోరబడుచున్నవి. సదరు టెండర్లు అదే రోజు మధ్యాహ్నం 3-30 గంటలకు హాజరుగాగల టెండరు దారుల లేదా వారి ఆఫీసుకు సంబంధించిన ప్రతినిధుల యెదుట తెరువబడును.

స్పెసిఫికేషను ఖరీదు రూ: 52/— [ఏబది రెండు రూపాయలు మాత్రమే] [తిరుగు బహుమానము లేదు] డిమాండ్ డ్రాఫ్ రూపములో పే ఆఫీసర్, ఎ. పి. ఎస్. ఇ. బోర్డు, విద్యుత్ సౌధ, హైదరాబాదు—500049 వారి పేర్న చెల్లించవలెను.

ఏ ఇతర విధములైనటువంటి చెల్లింపు పద్ధతి అంగీకరించ బడదు. మరియు డిమాండ్ డ్రాఫ్ట్ ఈ క్రింది సంతకం దారునిపేర్న పొందియుండరాదు. పైన పేర్కొన్న పత్రములకు సంబంధించిన డిమాండ్ డ్రాఫ్టును దాఖలు పరుస్తూ స్పెసిఫికేషన్ కాపీలు ఈ క్రింది సంతకం దారుని ఆఫీసునుండి లేదా 16—1—77 నుండి లేదా తరువాత గాని పొందగలరు. స్పెసిఫికేషన్ కొనుగోలు చేయుని టెండరుదారులనుండి అందుకొనబడిన టెండర్లు పరిగణింపబడవు.

వి. రామారావు,
మేనేజింగ్ ఇంజనీర్
[ఎలక్ట్రికల్]
హైడో డిజైన్స్.

తంతి: 'SEHY
ఫోన్ నెం. 30506
ఎక్స్‌టెన్షన్- 250.
L. O. No. 69/76-1.

వేలము అమ్మకము

దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్

1977 జనవరి 27, 28, తేదీలలో [illegible] 10 గంటలకు [illegible] & 1977 ఫిబ్రవరి 4, 5, తేదీలలో [illegible] 10 గంటలకు [illegible] & [illegible]

[illegible]

సికింద్రాబాద్—500081

చేనేతవారి పరిస్థితి మెరుగుకు మరమగ్గాలే శరణ్యం

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

హైదరాబాద్, జనవరి 19 : చేనేతరంగం పైన ఆధారపడి ఉన్న లక్షలాది వీరుల్ని గాని, వారి జీవనం మెరుగుపరచేందుకు ఈ రంగాన్ని పటిష్టంచేసేబృహత్ప్రయత్నంలో ప్రభుత్వం విగా దీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న పలు క్లిష్ట సమస్యలను ఏ కోణం నుంచి అవలోకించినా దేశవ్యాప్తంగా చేతి మగ్గాల స్థానే మర మగ్గాల ప్రవేశపెట్టడం ఒక్కటే శాశ్వత పరిష్కారమార్గంగాతాము గట్టిగా విశ్వసిస్తున్నామని రాష్ట్ర చేనేత విషయాల శాఖ మంత్రి శ్రీ కె. వి. కేశవులు బుధవారం ఇక్కడ పునరుద్ఘాటించారు.

తమ యీ-వాదంపై ఆంధ్రపత్రిక బుధవారం సంపాదకీయంలో లేవనెత్తిన కొన్ని సందేహాలకు సచివాలయంలో విలేకరుల సమావేశంలో సమాధానాలిస్తూ, శాశ్వత ప్రాతిపదికపై ప్రస్తుత పరిస్థితికి ప్రత్యామ్నాయ పరిష్కారాన్ని ఎవరైనా సూచిస్తే తప్ప, తాము సూచించిన మార్గమే సమంజసమైనదని ఆయన సమర్థించారు. ఈ ప్రతిపాదన ఉచితానుచితాలను గూర్చి సవిస్తృతమైన ఆలోచన చేసిన తరువాతనే తాను ఈ అభిప్రాయానికి వచ్చానని మంత్రి తెలిపారు. ప్రజలలో సహజంగా గల కొన్ని అనుమానాలను ఆంధ్రపత్రిక ప్రకటించడాన్ని ఆయన హర్షించారు.

ప్రస్తుత వ్యవస్థను మార్చాలన్న ఆలోచన ఎందుకు కలిగిందన్న ప్రశ్నకు శ్రీ కేశవులు సమాధానమిస్తూ, ఇలా చెప్పారు: "ఈ ప్రశ్న కొత్తదేమీ కాదు. వీళ్ళ క్రితం శ్రీ కమంగో, శ్రీ అశోక్‌మెహతా సంఘాలే దీనిని సిఫార్సు చేసి ఉన్నాయి. కేంద్రప్రభుత్వం ఆ సూచనలను ఆమోదించి, కొన్నిటిని ఆచరణలో పెట్టింది కూడా. కొన్ని రాష్ట్రప్రభుత్వాలు వీటిని అవలంబించుకున్నాయి. ఆంధ్రప్రదేశ్ కూడా మార్పు ఏహించింది. అంటే ఏ కారణాలవల్ల కేంద్రం మళ్ళీ కొంతకాలంపాటు ఈ విధానాన్ని ప్రక్కకు నెట్టింది. మారుతున్న పరిస్థితులకు కొత్త అనుభవాల దృష్ట్యా ఎందుకు మళ్ళీ ఈ మార్గం అవలంబించకూడదనే ఆలోచన దేశంలో బయలుదేరింది."

ఈ సూచన కేవలం ఆంధ్రప్రదేశ్‌కోసమే కాదు. ఇతర రాష్ట్రాలకు కేంద్రానికికూడా నేను ఈ సూచన చేశాను.

అంతా అంగీకరిస్తేనే అవసరమైతే మార్పులు చేర్పులతో ఒక సమగ్ర పథకాన్ని రూపొందించుకోవచ్చు.

లాభనష్టాలని అన్ని చేతిమగ్గాలకు ఇది వర్తించాలి. నైపుణ్యం అవసరమయ్యే లాభదాయకమైన, ఎగుమతి చేయదగినవస్త్రాలు జెనారస్, కంచి, గద్వాల మొదలగు భారతీయ చేత కళాప్రభావాన్ని బాటు చీరల విషయంలో చేతి మగ్గాలను ప్రోత్సహించితీరాలి. దీనిలో ఎట్టి సంకోచం ఉండనవసరంలేదు.

పేదలో నిమగ్నమయ్యే వారికి ఉన్నతశిక్షణ ఇతర సహాయం కూడా చేయాలి. అంతేగాని అన్ని చేతిమగ్గాలు తీసివెయ్యాలని నేనుబట్టం లేదు.

పోతే మరమగ్గాలకి దేశంలో వ్యతిరేకత ఎంతయినా ఉన్నదనవచ్చు. అయితే వాస్తవ విషయాలను మాత్రం విస్మరించకూడదు.

లైసెన్సులేని మరమగ్గాలు అసంఖ్యాకంగా ఉన్నాయి. అవి తయారుచేసే వస్త్రం చేతి వస్త్రంగా చెలామణి అయిపోయిన్న విషయం బహిరంగ రహస్యం.

మిల్లుల ఆధునికీకరణవల్ల జరుగుతున్న దేమిటి ? లైసెన్సులేని మరమగ్గాల పెరుగుదలే. చేనేత, మరమగ్గాల నేత మధ్య వ్యత్యాసం కనుగొనే మార్గం ఎవరు కనిపెట్టలేదు. కనిపెట్టలేరు కూడా. ఉత్పాదకశక్తి, ఉత్పత్తి వ్యయం విషయం కూడా అంతే.

రిబేటువల్ల అక్రమాలు

చేతి మగ్గాల కోసం ప్రభుత్వం చేసే పోటు విధానం దేశంలో గందరగోళం మాత్రమే సృష్టిస్తున్నది. అక్రమ పద్ధతులను ప్రోత్సహిస్తున్నది. అంతేకాదు. రిబేటు పద్ధతి వీవర్లకు శాశ్వతంగా పేదవారిగానే ఉంచేటటువంటిది. వారు ప్రభుత్వఆధారం పైనే నిరంతరం ఆధారపడి జీవించాలి.మరి ఈ వ్యవస్థనే ప్రోత్సహించుదామా ? అందరూ ఆలోచించవలసిన సమయం వచ్చింది.

దేశంలో సుమారుగా 30 లక్షల చేతి మగ్గాలు ఉన్నాయి. ఇందులో అయిదు లక్షలు అస్సాం రాష్ట్రంలో కేవలం కుటుంబ అవసరాలను మాత్రమే తీర్చేగుణా సంబంధమైనవి.

మరొక అయిదు లక్షల మగ్గాలు సీజనల్‌గా పని చేసేటటువంటివి. ఎగుమతి వస్త్రాలు, కళాత్మకమైన వస్త్రాలు తయారు చేసేవి మరో అయిదు లక్షలుంటాయి.

ఇక మిగిలినవి సహకార రంగంలో 15 లక్షల మగ్గాలు . ఇవి కూడా 15 లక్షలు ఉంటాయని నేను నమ్మటేదు. నిండుగుంటే సహకార రంగంలో ఉన్న మగ్గాల సంఖ్య గూర్చి కొంత అధికారులతో చర్చించి, దాంట్లో సభ్యత్వం ఉంది. గిట్టుబాటు కాని వృత్తులు కొందరు వీవర్లు, ఈ వృత్తినుంచి తప్పుకున్నవారున్నారు. యువతరమేమో నూతన మైన ఆధునిక రంగాలవైపే దృష్టి చూపుతున్నారు. ఇలా దృష్టిలోకి తీసుకుంటే ఈ సంఖ్య దాదాపు రక్షణగానేఉంటుంది. బహుశా 10 లక్షలు ఉండవచ్చనేమో. అందువల్లనే మన విషయాలు కలిసివస్తే లడేశాలపై రాష్ట్రప్రభుత్వాలు వాస్తవమైన మగ్గాల కోసం సమాచారం సేకరిస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో ఈ పని చురుగ్గా సాగుతోంది. వచ్చే నెలలో పూర్తి అవుతుంది.

ఈ పని లక్షల మగ్గాలను ముందుగా మనం మాగ కురావాలి. ఇలే స్వేచ్ఛ ఇవ్వవచ్చు. ఇతరుల్లాగా కూడా చేతిమగ్గాల గిట్టుబాటు పెంచుకుంటే మరమగ్గాల వైపు క్రమేణా మారుతారు. పదిలక్షల మగ్గాలు మరమగ్గాలు కావాలంటే మగ్గానికి రు. 5 వేల చొప్పున 500 కోట్లు కావలసి వస్తుంది. ఇందులో ఏ సంవత్సరానికి తాతమోదంగా 200 కోట్లు కేంద్ర ప్రభుత్వం ఏ బడ్జెట్‌లో లేక పథకాల కాలంలోనయినా వలసి ఉంటుంది. మిగిలిన రు. 300కోట్లు, ద్యాంకుల నుంచి పొందగలగాలి.

కేంద్రప్రభుత్వం రు. 200 కోట్లు ఎక్కడనుంచి తేగలదంటారేమో? దానికి కూడా మార్గాలున్నాయి. దేశంలో మొత్తం 80 కోట్ల మీటర్ల వస్త్రం ప్రస్తుతం తయారవుతున్నది. ఇందులో నాలుగవవంతు అంటే 20 కోట్ల మీటర్లు చేనేత రంగానికి కేటాయించారు. ముందుగా 10 కోట్ల మీటర్ల వస్త్రం తయారు చేయనివ్వాలని ఇటీవలనే నిర్ణయించిన విషయం అందరికీ తెలిసిందే. కేంద్రం ఏటా భరించే రిబేటు రు. 20 కోట్లు.

దీనిని మర మగ్గాలకోసం వినియోగించుకోవచ్చు. పోతే మిగిలిన 600 మిలియనుల మీటరులు మిల్లులో తయారవలసిఉంది. దీనిని కూడా మరమగ్గాల రంగానికే కేటాయించాలి. మిల్లుల మీటరుకు రూపాయి పది పైసలు చొప్పున నష్ట పోతున్నందున 35 పైసల వరకు సబ్సిడీ యిస్తామని కేంద్రం యిటీవల ప్రకటించింది. మిగిలిన 75 పైసల మిల్లులే భరించాలి. అయితే అయిదు సంవత్సరాల పాటు 50 పైసల చొప్పున తమది కాదనుకొని భరించాలి. అప్పటికీ వారికి 25 పైసల చొప్పున నష్టం తగులుతుంది. అంటే ఏటా వారు రు. 30 కోట్లు యివ్వకోవాలి.

ఇదివరకే మీటరుకు 35 పైసలు చొప్పున యిస్తున్న సబ్సిడీ అప్పుడు తప్పుతుంది.గనుక మరొక రు. 21 కోట్లు ఏటా మిగులుతుంది. ఈ మొత్తం రు. 71 కోట్లు, అయిదు సంవత్సరాలకు రు. 355 కోట్లు నిజానికి ప్రభుత్వం భరించాలని చూచించింది. రు 200 కోట్లే. మిగిలినవి ఎంతయినా అది బ్యాంకులనుంచి తెచ్చుకోవచ్చు.

జీవన విధానంలో మార్పు వుండదు

ఇందువల్ల నేత పనివారి వృత్తి విధానంలో మార్పు ఉండనే ఉండదు. నిజానికి ఒకే ఒకే షెడ్డులో అన్ని మగ్గాలు పెట్టి పరిశ్రమ వాతావరణం ఉండే బదులు వికేంద్రీకరించి ఎవరికి వారిని వారివారి యింట్లో మరమగ్గాలు పెట్టుకొనివచ్చు. సహకార సంఘం అజ్మాయిషి ఉండనే ఉంటుంది. వస్త్రం నేతకు ముందు, తదుపరి సౌకర్యాలను జాతీయ జవుళి సంస్థ సమకూర్చాలి.

విద్యుచ్ఛక్తి దొరుకుతుందా అనేది సమస్య కావలసి. ఎందుకంటే దేశంలో గ్రామాలన్నింటిని వేగంగా విద్యుదీకరిస్తున్నారు.

నిరుద్యోగానికి తావులేదు

కుటుంబంలో కష్టం ముగ్గురు సమేపే చేతి మగ్గాలకి ఒకరే నడుకగల మరమగ్గం వల్ల నిరుద్యోగం పెరుగుతుందనే వాదం సరికాదు. ముగ్గురు కుటుంబ సభ్యులు కలసి కూడా చేతి మగ్గం ద్వారా రోజుకు మూడు నుంచి అయిదు రూపాయలకు మించి సంపాదించలేక పోతున్నారు. అలాంటిది మరమగ్గం పైన ఒకరే పని చేస్తూ పదిహేను నుంచి 20 రూపాయల వరకు కూలి రోజుకు సంపాదించవచ్చు. మిగిలిన ఇద్దరుగుయిరుగురు వృత్తులు చేసుకోవచ్చు. ఆ విధంగా కుటుంబ ఆదాయం యింకా పెంచుకునే అవకాశాలు ఉన్నాయి. చేనేతరంగాన్ని పని చేసేవ్యక్తికి ఆయుర్దాయం కూడా ఉంది. మరమగ్గాల వల్ల రాబడుల్లో తగ్గుతుంది. ఈ ప్రతిపాదనను అందరు శ్రద్ధగా అవగాహనచేసుకుని ప్రత్యామ్నాయ పథకాలు సూచించే పక్షంలో నా వాదనలో మార్పుకు సిద్ధంగా ఉన్నాను.

ఆంధ్రప్రదేశ్ మంత్రుల హర్షం

హైదరాబాదు, జనవరి19: లోక్‌సభకు రద్దుపరచి ఎన్నికలు జరుపాలన్న ప్రధానిప్రకటనకు ఆంధ్రప్రదేశ్‌లో హర్షం వ్యక్తపరచినన్నారు.

నిజ్జతతో సమాలంలో చేసిన నిర్ణయంగా వ్యవహరించారని మంత్రి శ్రీ చొక్కారావు అభివర్ణించారు. కాంగ్రెసు పార్టీ ప్రజాస్వామ్య సంప్రదాయాలకు అనుగుణంగా యీ చర్య చేపట్టినట్లు తెలిపారు.

కాలపరిమితి ముగియడానికి 15 నెలల ముందుగానే ఎన్నికలు జరుపాలనడం ప్రజాస్వామ్యం పట్ల, భారత ప్రజల పట్ల ప్రధానికి గల విశ్వాసం తెలియపరుస్తున్నదన్నారు. ప్రధానికి స్వతంత్రంగా దేశంలోను యితర దేశాలలోను ప్రచారం సాగించేవారికి ఒంది పెద్ద చెంపపెట్టు వంటిది కాగలదని ఆయన అన్నారు.

కాంగ్రెసు పార్టీ పట్ల, శ్రీమతిఇందిరా గాంధి పట్ల ప్రజలు తమ విశ్వాసాన్ని ప్రకటించగలరని శ్రీ చొక్కారావు అన్నారు.

కార్మికమంత్రి శ్రీ టి. అంజయ్య కూడా హర్షం వ్యక్తపరచారు. కాంగ్రెసు కార్యకర్తలు వోటరులలో సన్నిహితంగా ఉండాలన్నారు.

ఆర్థిక మంత్రి శ్రీ పీడతల రంగారెడ్డి తమ హర్షం వ్యక్తపరచారు. కాంగ్రెసుపార్టీ నాయకత్వానికి పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో గల విశ్వాసం ఈ చర్యవల్ల ద్యోతకమవుతున్నదన్నారు.

ఈజిప్ట్‌లో అధిక ధరలకు నిరసనగా అల్లర్లు

పలువురి మృతి : పెక్కుమందికి గాయాలు

కైరో, జనవరి 19: ప్రజలు దుర్భర్త్య భారితమైన ప్రదర్శనలకు పాల్పడటం అల్లర్లలో పలువురు మరణించడం, గాయపడడం, అలెము కావడం జరిగిన దురిమిలా అధ్యక్షులు శ్రీ అన్వర్‌సాదత్, పెక్కు నిత్యావసర సరుకుల ధరలు పెంచుతూ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను నేడు తాత్కాలికంగా రద్దు చేశారు.

ఒక్క కైరో నగరంలోనే ఈ అల్లర్లలో కనీసం 12 మంది చనిపోయినట్లు తెలుస్తోంది. ఎందరైనా మంది గాయపడ్డారు. కైరోలోనూ అలెగ్జాండ్రియాలోను గత రెండు రోజులలో వందలాది జనాన్ని అరెస్టు చేశారు.

అల్లర్లలో కోట్లాది ఈజిప్షియన్ పౌండులు విలువ చేసే ఆస్తులు ధ్వంసం అయ్యాయి.

బియ్యం, చక్కెర ధరలను పెంచుతూ ప్రభుత్వం చేసిన ప్రకటన పట్ల ఆగ్రహోదేశురైన ప్రజలు పెద్ద ఎత్తున ప్రదర్శనలు జరిపారు.

ఇక్కడి ఈజిప్టు ఉపాధ్యక్షుడు హుసన్ ముబారక్ నివాస భవనంపై దాడిచేసి భవనాన్ని ధ్వంసం చేశారు. తివాచీలను బయటకు లాగి దగ్ధం చేశారు.

అంతటితో ఆగకుండా అధ్యక్షులు అన్వర్ సాదత్ చిత్రపటాన్ని జడివిధిలో తగులబెట్టారు.

అలెగ్జాండ్రియా వీధులలో తిరుగుతున్న బస్సులను ప్రదర్శకులు ఆపి తగలబెట్టారు. దుకాణాల మీద రాళ్ళు విసిరారు. ప్రధాన వీధులపై రాకపోకలు అటకాయించారు.

కైరోలో నిన్న వీధులలో దుర్భర్త్య కాండ జరిగింది. పోలీసులు రంగంలోకి ప్రవేశించి 400 మందిని అరెస్టుచేశారు. బాష్పవాయువు ప్రయోగించారు.

అలెగ్జాండ్రియాలో సైనిక దళాలు ప్రవేశించి పరిస్థితిని అదుపు చేయవలసి వచ్చింది. రేవువద్ద సైనిక దళాల గస్తీ ఏర్పాటు చేయబడింది.

కైరోలో జన సమ్మర్దంగల ప్రాంతంలో ప్రదర్శకులు మూడు పోలీసు స్టేషన్లను ధగులబెట్టారు. పోలీసులు తీసుకున్న చర్యలలోఎంతమందిక్షతగాత్రులైనదీ తెలియలేదు.

ప్రదర్శకులకు, పోలీసులకు మధ్య కొట్లాటలు జరిగాయి.

అయిదువేల మంది ప్రదర్శకులు పార్లమెంటు ఎదుట, ప్రభుత్వ పత్రికా కార్యాలయాలవద్ద నిరసన ప్రదర్శనలు జరిపారు.

దేశంలో ఇప్పటికి 74 లక్షలకు పైగా ఇళ్లస్థలాలు కేటాయింపు

మద్రాసు, జనవరి 19: ప్రస్తుత పంచవర్ష ప్రణాళిక ప్రారంభమయ్యే నాటికి కోటి 13 లక్షల ఇళ్ల స్థలాలు పంచిపెట్టవలసి ఉండగా, ఇంతవరకు దేశవ్యాప్తంగా 74 లక్షలకు పైగా ఇళ్ల స్థలాలు ప్రజలకు కేటాయించడం జరిగిందని కేంద్ర గృహ వసతిశాఖ కార్యదర్శి శ్రీ ఎస్. జె. కామత్ నేడుఇక్కడ పత్రికా నిలేఖరులకు చెప్పారు.

వీటిలో 56 లక్షల స్థలాలను కేటాయింపు పొందినవారు స్వాధీనం చేసుకున్నారని కూడా ఆయన తెలిపారు.

గృహవసతి సదుపాయం పరిష్కరించేందుకు వ్యక్తిగత కృషి ద్వారా నిర్మాణాన్ని ప్రోత్సహించేందుకు స్థలాలు సర్వేసులు సమకూర్చడానికి ప్రాముఖ్యం ఇస్తున్నట్లు శ్రీ కామత్ చెప్పారు. హరిజనులకు సంబంధించినంతవరకు నిర్మాణ వ్యయంలో 80 శాతం వరకు బ్యాంకుల నుంచి నాలుగుశాతం వడ్డీపై పెట్టుబడి సమకూరుస్తున్నట్లు, ఇతర బలహీన వర్గాలవారికి 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమం క్రింద ఇదు నుంచి ఏడు శాతం వడ్డీపై ఋణాలు లభించ జేస్తున్నట్లు వివరించారు.

ఆర్థికాభివృద్ధి సాధించాలంటే ముందు నిర్మాణాలను అభివృద్ధి పరచడం అవసరమని బహుళార్థసాధక సమితి సర్వేలో వెల్లడి అయిన అంశం తక్కువ ఖర్చుతో గృహ నిర్మాణం అన్న విషయమై నేడు జరిగిన సదస్సులో పరిశీలించడం జరిగిందని శ్రీ కామత్ తెలిపారు.

చాగంటిపాడు సర్పంచి తొలగింపు

బందరు, జనవరి 19 : గన్నవరం తాలూకాలోని చాగంటిపాడు గ్రామ పంచాయతీ సర్పంచి శ్రీ అప్పం రంగారావును పదవి నుండి తొలగిస్తూ జిల్లా కలెక్టరు శ్రీ పి. ఎస్. రావు ఉత్తర్వు చేశారు. మెజారిటీ సభ్యులు అతనిపై అవిశ్వాసం ప్రకటించడంలో కలెక్టరు ఈ చర్య తీసుకున్నారు.

[స్వ. వి.]

మద్రాసు రేసులు :

బుధవారం పందాలఫలితాలు

[అశ్వ ఘోష]

మద్రాసు, జనవరి 19 : నేడు జరిగిన గుర్రపు పందాల ఫలితాలు :

మొదటి రేసు : ప్రిన్సెస్ విన్ రు20 ప్లేసు రు 14 కింగ్ టాజోస్లేసు రు 18, పరిమాణ్ రు 59.

రెండవ రేసు : స్లయింగ్ రాకెట్ విన్ రు. 28 ప్లేసు రు 20 నిరిగెంట్ ఎంటర్ ప్రైజ్ ప్లేసు రు 40, పరిమాణ్ రు202.

మూడవ రేసు : కమాండింగ్‌బాల్ విన్ రు 60 ప్లేసు రు 14 కురాల్ ప్లేస్ రూ 16, జస్టీబాయ్‌ప్లేస్ రు 12 పరిమాణ్ రు 284.

నాలుగవరేసు: రాండిబిన్ రు 26 ప్లేసు రు 12 ఇంకాలెటర్ ప్లేస్ రు 12 పరిమాణ్ రు 28.

డా. టి.వి.ఎస్. శర్మ అభినందన సభ

విజయవాడ, జనవరి 19 : డా. టి. వి. ఎస్. శర్మ బ్రిటన్‌లో పర్యటించి ఇటీవలే తిరిగివచ్చిన సందర్భంగా అభినందన సభ శ్రీ పాటిబండ్ల సుందరరావు అధ్యక్షతన జరిగింది. డా. ఉప్పులూటి వెంకటరత్నం, డా. నిమ్మలపాటి వెంకటేశ్వరరావు, డా. ఎన్. సత్యనారాయణ, శ్రీయుతులు చుక్కపల్లి పిచ్చయ్య, వై. రాజగోపాలరావు ప్రభృతులు ప్రసంగించారు. శ్రీ ఎం. బాలసుబ్రహ్మణ్యం స్వాగతం పలుకగా, శ్రీ కొత్తపాటి వరరావు వందన సమర్పణ చేశారు. డా. శర్మ బ్రిటన్‌లోని విద్యా వైద్య పద్ధతులను తమ పర్యటనానుభవాలను సాకల్యంగా వివరించారు.

క్వారీ కంట్రాక్టర్ల సమావేశం

విజయవాడ, జనవరి 19 : ఆంధ్రప్రదేశ్ కంస్ట్రక్షన్ అండ్ క్వారీయింగ్ కంట్రాక్టర్స్ అసోసియేషన్ శ్రీ వీరమాచనేని సుబ్బారావు అధ్యక్షతన నిన్న సమావేశమైంది. క్వారీలలో పనిచేసే కార్మికులకు ఎదురవుతున్న సమస్యలను గురించి, రెండు పార్శ్వ సీసాలకు చెల్లించే విషయాన్ని గురించి స్పెండర్డ్ స్పెసిఫికేషన్ కమిటీలో అనుభవమున్న కంట్రాక్టర్లకు ప్రాతినిధ్యాన్ని కల్పించడాన్ని గూర్చి, కంట్రాక్టర్లు ఎదుర్కొంటున్న ఇతర సమస్యలను గురించి ప్రభుత్వ దృష్టికి తెచ్చేందుకు నిర్ణయించారు. తీర్మానాలు తీసుకుబడినవి. ఈ కార్యక్రమాలను అమలు జరుపడానికై దిగువ వారితో కమిటీ ఏర్పాటయింది. అధ్యక్షులు శ్రీ గరిపాటి రామశాస్త్రి, ప్రధాన కార్యదర్శి శ్రీ తోట సూర్యప్రకాశరావు, కార్యదర్శి శ్రీ వి. నాగేశ్వరరావు, సహాయ కార్యదర్శులు శ్రీ కుప్పా కోటేశ్వరరావు శ్రీ బుద్ధా రామమోహనరావు,కోశాధికారి శ్రీ మామునూరిమల్లిఖార్జునరావు.సంఘంలో పలువురు సభ్యులు పాల్గొన్నారు.

శాసనసభ్యునికి సన్మానం

విజయవాడ, జనవరి 19 : పూర్ణానందంపేట కాంగ్రెసు సంఘం ఇటీవల శ్రీ తుమ్మల సాంబమూర్తిరావు అధ్యక్షతన సమావేశమై 25 సంవత్సరాలు శాసన సభసభ్యత్వం పూర్తి చేసిన శ్రీ గంట్యాన సూర్యనారాయణకు ప్రజా పరిషత్ సన్మానించుటకుగాను రజతోత్సవసన్మాన సంఘం ఏర్పాటు చేసుకున్నారు.

ప్రతిపక్షాల కర్తవ్యం

(1 వ పేజీ తరువాయి)

ప్రచారానికి వీలు యివ్వవని కొన్ని ముఖ్యమైన ప్రాంతాలలో మాత్రమే పర్యటించవచ్చునని, కొన్ని ప్రకటనలు చేయవచ్చునని అన్నారు.

శ్రీ అనంతశయనం అయ్యంగార్ హర్షం

తిరుపతి, జనవరి19: లోక్‌సభకు ఎన్నికలు మార్చిలో జరుపాలన్న ప్రధాని ప్రకటనపట్ల మాజీ గవర్నర్ శ్రీ ఎం. అనంతశయనం అయ్యంగార్ తమ హర్షం వ్యక్తపరచారు. లోక్‌సభను రద్దు పరచినందుకు కూడా హర్షం వ్యక్తపరచారు.

అత్యవసర పరిస్థితి ఎత్తివేసిన తరువాత ఎన్నికలు జరుపడం మంచిదన్న అభిప్రాయాన్ని అయన వ్యక్తపరచారు. ఎన్నికలలో కాంగ్రెసు అత్యధిక మెజారిటీతో విజయం సాధించగలదన్నది తమ అశాభావంగా పేర్కొన్నారు. [స్వ.వి]

రాజస్థాన్ ముఖ్యమంత్రి

జైపూర్, జనవరి 19: లోక్‌సభకు ఎన్నికలు జరుగుతాయన్న ప్రకటన పట్ల రాజస్థాన్ ముఖ్యమంత్రి శ్రీ హరిదేవ్‌జోషి హర్షం వ్యక్తపరచారు.

నిర్ణయం సమాలంలో తీసుకున్నారన్నారు.

ప్రజలలో ప్రధానికి సంపూర్ణ విశ్వాసం కలదని అమె ప్రజాస్వామికవాది అని ఈ నిర్ణయం నిరూపించినదని శ్రీ జోషిపేర్కొన్నారు.

రాజస్థాన్ పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ గిరిధరిలాల్ వ్యాస్ ప్రధాని శ్రీమతిఇందిరా గాంధి నిర్ణయానికి హర్షం వ్యక్తపరచారు. కాంగ్రెసుకు ప్రజాస్వామికంలో విశ్వాసం కలదని అది ప్రజల పార్టీ అన్నది నిరూపిత మైనదన్నారు.

అత్యవసర పరిస్థితిని పూర్తిగా తొలగించాలి: -శ్రీ నంబూద్రిపాద్

తిరువాంధ్రం, జనవరి 19 : అత్యవసర పరిస్థితిని పాక్షికంగా సడలించడం మాత్రమే కాక పూర్తిగా తొలగిస్తే ఎన్నికలు స్వేచ్ఛగా జరుగగలవని మార్క్సిస్టు కమ్యూనిస్టు నాయకుడు శ్రీ ఇ. ఎం. ఎస్. నంబూద్రిపాద్ అన్నారు.

ఎన్నికలు జరుపడానికి అత్యవసర పరిస్థితిని పూర్తిగా తొలగించాలని తమపార్టీ కోరుతున్నదన్నారు. పత్రికలపై ఆంక్షలను ఎత్తివేయాలని డిటెన్యూలను విడుదల చేయాలని కోరారు.

ఎన్నికలలో పాల్గొనే విషయమై నిర్ణయం తీసుకోవడానికి పార్టీ సమావేశం జరుగుతుందన్నారు.

మరికాస్త ప్రతిపక్ష పార్టీలతో ఐక్య సంఘటనను పునరుద్ధరించాలన్నది తమపార్టీ విధానం కావన్నారు. పార్టీ స్వేచ్ఛగా తమ పార్టీ అభ్యర్థి కలదని ఈ సమస్యలపై ప్రజల దృష్టి మరలాలని అన్నారు.

పంజాబ్ పి.సి.సి. అధ్యక్షుని హర్షం

చండీగఢ్, జనవరి 19 : పంజాబ్ రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ గుర్నామ్‌సింగ్ ఎన్నికలు జరుపాలన్న ప్రధాని ప్రకటనపట్ల హర్షం వ్యక్తపరచారు.

శ్రీ ప్రకాశ్ వీర్ శాస్త్రి హర్షం

హైదరాబాదు, జనవరి 19: పార్లమెంటు సభ్యుడు శ్రీ ప్రకాశ్‌వీర్ శాస్త్రి ఎన్నికలకు సంబంధించిన ప్రధాని ప్రకటన పట్ల హర్షం వ్యక్తపరచారు.

ప్రజాస్వామిక పునాది బలపడే రీతిగా లోక్సభ అధ్యక్షులైన వాతావరణంలో ఎన్నికలలో పోటీ జరుగడానికి ప్రయత్నాలుజరుగుతున్నవని తమ విశాల భావాన్ని వ్యక్తపరచారు.

నలుగురు శంకరుల అపూర్వ సమావేశం

సికింద్రాబాద్, జనవరి 19 : శృంగేరి శంకరులు అభినవ విద్యాశంకరులు ఇక్కడకు చేరారు. ఇరువురు, ద్వారక, పూరి శంకరాచార్యులను వారు యిక్కడ కలుసుకొనినారు.

అదివరకటి 1200 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన పీఠాల నలుగురు అధిపతులు ఒకచోట కలుసుకుని కొన్ని విషయాలపట్ల ద్వారక పీఠాధిపతులు చెరియ చేస్తున్నారు.

నలుగురు శంకరాచార్యులు నేడు ఒక గంటలో స్నానాదికములు పూర్తి చేశారు. అయితే వారు నలుగురు కలుసుకున్నారా అనేది యింకా రూఢిగా తెలియ రాలేదు.

శృంగేరి శంకరులు గతరాత్రి ఇక్కడకు వచ్చారు. ద్వారక పీఠాధిపతులు అభినవ సచ్చిదానందేంద్ర 16వ తేదీన విచ్చేశారు. పురి పీఠాధిపతులు స్వామి శాంతానంద్, పూరిపీఠాధిపతులు నిరంజన్‌దేవ్ తీర్థ లోగడనే యిక్కడకు విచ్చేశారు.

పది సంవత్సరాల క్రితం శృంగేరి, ద్వారక, పూరి శంకరులు ముగ్గురు అది శంకరుల జన్మ స్థానం కలాదితో కలుసుకున్నారు.

వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్‌కు ప్రమాదం : విద్రోహ చర్య కారణమని అనుమానం

[స్వకీయ విలేఖరి]

చిత్తూరు, జనవరి 19 : హైదరాబాదు నుంచి తిరుపతి వస్తున్న వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ నిన్న తెల్లవారుజామున సుదనుమ్మకు 25 కిలోమీటర్లు దూరంలో తుమ్మగుంటు, కురబలకోట స్టేషన్లమధ్య పట్టాలుతప్పింది. విద్రోహచర్యయే దీనికి కారణమని అనుమానిస్తున్నట్లు పోలీసుసూపరింటెండెంట్ శ్రీ పి. రాములు చెప్పారు. ఫిష్‌ప్లేట్లు మాయమయి పుండడాన్ని గాంగ్‌మన్‌కనుగొన్నాడు. ప్రమాద ప్రాంతంలో సుమారు ఒకటి దొరికింది. ఐదు బూరుసుంచి పోలీసు అనుకాలను రప్పిస్తున్నారు. వెంకటాద్రిఎక్స్‌ప్రెస్‌కుజరిగిన ప్రమాదంలో, ఇంజన్ డ్రయివరు, అర్గురు మహిళలు, నల్గురు పురుషులు గాయపడ్డారు. వీరిని ఆసుపత్రులకు తరలించారు. క్షతగాత్రులకు ఆర్. టి. సి. బస్సులలో గమ్యస్థానాలకు చేర్చారు. ఎక్స్‌ప్రెస్‌కు చెందిన వంజను, నాలుగు బోగీలు అధ్వస్థావస్థాత్మ లోయ ప్రాంతానికి అవతలగా పట్టాలు తప్పాయి. ప్రమాదవార్త తెలియగానే జిల్లా రెవిన్యూఅధికారి శ్రీమతి గాయత్రి, ఇతర అధికారులతో అక్కడకువెళ్ళి సహాయ చర్యలను తీసుకున్నారు. సమగ్రమయిన దర్యాప్తు జరిగేవరకు రైళ్ళ రాకపోకలను నిలిపివేశారు.

ప్రకాశ్‌సింగ్ బాదల్ విడుదల

చండీగఢ్, జనవరి 19 : పంజాబ్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ ప్రకాష్‌సింగ్ బాదల్‌ను ఢిల్లీలో గురద్వారా ప్రబంధక్ సంఘం, లక్కర్జుడు శ్రీ గురుచరన్‌సింగ్ టోహ్రాను జైలులో ముగ్గురు ఆకాలీనాయకులను నేటి రాత్రి విడుదల చేశారు.

అత్యవసర పరిస్థితి ప్రకటన అనంతరం వీరిని నిర్బంధంలో ఉంచారు.

నిడమర్రులో కల్యాణోత్సవం

నిడమర్రు, జనవరి 19: పశ్చిమగోదావరి జిల్లా నిడమర్రు వెంకటాపురంలో వేంచేసియున్న శ్రీ బాలవెంకటేశ్వరస్వామివారికల్యాణోత్సవం యిటీవల జరిగింది. శ్రీ కందాడ వెంకటరామచంద్రాచార్యుల ఆధ్వర్యంలో శ్రీ సీతారామ శాస్త్రిదంపతుల పర్యవేక్షణలో శ్రీ నాయుడు నాగభూషణం, వారి ధర్మపత్నీ శ్రీమతి రమాదేవి శాంతల్యాణోత్సవం జరిపారు. పలువురు భక్తులు ఈ ఉత్సవాన్ని తిలకించారు.

సెంట్రల్ వేర్‌హౌసింగ్ కార్పొరేషన్

[భారత ప్రభుత్వ యాజమాన్య సంస్థ]

టెండరు నోటీసు

ఆంధ్రప్రదేశ్‌లోని ఈ క్రింది సెంట్రల్ వేర్‌హౌసింగ్‌వద్ద గల వివిధ డిపాజిట్లనుండి ఈ దిగువ వివరముల ప్రకారం రెండు సంవత్సరముల కాలము ఆహార ధాన్యములు, పిరుపులు పప్పులు వంటి స్టాకులను హేండిలింగు చేయుటకు మరియు రవాణా చేయుట కొరకు కంట్రాక్టర్లను నియమించుటకై సెంట్రల్ వేర్‌హౌసింగ్ కార్పొరేషన్ (భారత ప్రభుత్వ యాజమాన్య సంస్థ) వారు సీలు వేసిన టెండర్లు కోరి టెండర్లను కోరుచున్నారు.

వ. నెం.	సెంట్రల్ వేర్ హౌస్ పేరు	టెండరుఫారములు అమ్మక మునకు లభించు తేదీ:	అమ్మకములు ఆపుచేయు తేదీ!	సీలువేసిన టెండర్లు అందుకొను ఆఖరుతేదీ!	తెరచు తేదీ
1.	కడప	22—1—1977	1—2—1977 సా. 5 గం.	3—2—1977 సా. 3 గం.వరకు	3—2—1977 సా. 3—30 గం.
2.	నెల్లూరు	22—1—1977	2—2—1977 సా. 5 గం.	5—2—1977 సా. 3 గం.వరకు	5—2—1977 సా. 3—30 గం
3.	రాజమండ్రి	22—1—1977	4—2—1977 సా. 5 గం.	7—2—1977 సా. 3 గం.వరకు	7—2—1977 సా. 3—30 గం

టెండరు ఫారము ఖరీదుగా రు. 15—లు (పదునైదు రూపాయలు మాత్రం)(తిరుగు జమరాదు) లొక్కముగా చెల్లించి ఆయా సెంట్

గంటల పంచాంగం

శ్రీ సర్వధారి నామ సం. మాఘ శు. పాడ్యమి : 1977వ సం. జ. 20 గురువారం సూర్యుడు మకరం. సూర్యుడు. సా 5.52, శ్రవణం: ఉ. 1.45, శతభిషం: ఉ. 8.05 వరకు వర్జ్యం: తె. 5.41 మొదలు

1977వ సం. జనవరి 21 శుక్రవారం శుక్లః శు. విదియ సా. 4.37, ధనిష్ఠ: ఉ. 1.22, శ్రవ వర్జ్యం: ఉ. 7.15 వరకు.

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938—1972)

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
నెరవర యప్రియము తనమనంబునకగు దా
నొరులకు నవి సేయకునికి
పరాయణము పరమధర్మపథము కిట్లన్
(మహాభారతము)

శ్రీ ఏలి నామ సం. మాఘ శు. పాడ్యమి
గురువారం

లోక్ సభకు ఎన్నికలు

ప్రస్తుత లోక్‌సభను రద్దుచేసి, మార్చి నెలలో ఎన్నికలు జరుపనిర్ణయించినట్లు ప్రధానమంత్రి శ్రీమతి గాంధి ప్రకటించారు. ఇది కొంత ఆకస్మికంగా జరిగిన నిర్ణయంగా కనిపిస్తున్నప్పటికీ, ఎన్నికలు గురించి ఈ మధ్య ప్రచారమవుతున్న ఊహాగానాల దృష్ట్యా, ఇప్పుడు ప్రధాన మంత్రి చేసిన ప్రకటన ఎవరికీ అంత ఆశ్చర్యం కలిగించకపోవచ్చు.

ఆనలు లోక్‌సభకు ఎన్నికలు 1976 మార్చిలోనే జరుగవలసి ఉంది. కాని లోక్‌సభ గడువును ఆరేళ్ళకు పొడిగిస్తూ రాజ్యాంగ చట్టాన్ని సవరించడం వల్ల, దరిమిలా లోక్‌సభ ఎన్నికలను మరో ఏడాది పొడిగించడానికి ప్రభుత్వం నిర్ణయించడం వల్ల గడువు లోపల ఎన్నికలు గురించి ఇదమిత్థంగా చెప్పలేని స్థితి ఏర్పడింది. దీనికి తోడు దేశంలో చెలరేగి ఉన్న ఒక రకమైన వాతావరణం బట్టి, ప్రజాస్వామిక వ్యవస్థ పూర్వం వలె కొనసాగుతుందా, ఎన్నికలు ఇంతలో సాధ్యమవుతాయా అని సందేహించినవారు కూడా లేకపోలేదు. ఈ పరిస్థితిలో ఇటువంటి సందేహాలను పటాపంచలు చేస్తూ ప్రధానమంత్రి చేసిన ప్రకటన సర్వత్రా హర్షదాయకమై తీరుతుంది. ప్రజాధికారంలో తనకు అచంచలమైన విశ్వాసం ఉండటం వల్లనే, ప్రస్తుత లోక్‌సభను రద్దుచేసి ఎన్నికలు జరిపించాలన్న నిర్ణయానికి వచ్చినట్లు శ్రీమతి గాంధి పేర్కొన్నారు. శాంతి సామరస్యం అభ్యుదయ లక్ష్యాభిముఖంగా పురోగమిస్తున్న దేశంగా భారత్‌కు ఉన్న గౌరవ ప్రతిష్ఠను నిలబెట్టడానికి కృషి చెయ్యాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ప్రధాని ఈ మాటలు, ఈ దేశంలో ప్రజాస్వామ్యం పురోభివృద్ధిని కాంక్షించే వారందరికీ ఒక భరోసా చేకూర్చగలవు

ఇప్పటికిక ఈ ఎన్నికలు అత్యవసర పరిస్థితిని విత్తివెయ్యకుండానే జరుగబోతున్నాయి. కాని 1967 లోనూ 1972 లోనూ అత్యవసర పరిస్థితిలో ఎన్నికలు నిర్వహించిన అనుభవం ఉన్నది గనుక, అప్పుడు లేని ఇబ్బందులు ఇప్పుడు ఎదురు కావలసిన అవసరం లేదు. అది గాక అత్యవసర పరిస్థితి మరింతగా సడలించగలమని ప్రధానమంత్రి హామీ ఇస్తున్నారు. నిర్బంధంలో ఉన్న ప్రతిపక్ష నాయకులనేకులను ఇదివరకే విడుదల చేశారు. మిగిలిన వారిని కూడా త్వరలో విడుదల చేయగలరని అనుకోవచ్చు. ప్రతిపక్షాలవారూ కొంత సంయమనంలో వ్యవహరించే ఎడల వారి అభిప్రాయాలు ప్రజలకు అందించడంలో పత్రికలకు మరింత అవకాశం లభించగలదని ఇదివరకు లాగా ఎన్నికలు న్యాయంగా నిష్పక్షపాతంగా జరుపగల వీళ్ళేర్పరుస్తారని ఆశించడంలో తప్పులేదు.

అయితే ఎన్నికల నిర్వహణకు చట్టరీత్యా ఉండవలసిన కనీస వ్యవధిని కల్పించినప్పటికీ, దెబ్బతిని ఉన్న ప్రతిపక్షాలు తమ్ము తాము కూడదీసుకుని ఎన్నికలకు సమాయత్తమవడానికి ఈ వ్యవధి చాలదని, తమను ఇరకాటంలో పెట్టడానికి ఈ అల్పవ్యవధి నిర్ణయం జరిగి ఉంటుందని ఒక అసంతృప్తి ఉండవచ్చు. ఎన్నికలు త్వరగా జరపాలని, ప్రతిపక్షాలు కూడా తరచు కోరుతూ వచ్చినందున ఇప్పుడు వ్యవధి గురించి పట్టించుకోవలసిన పనిలేదు. అదీ గాక వ్యవధి ఎంత తక్కువ ఉంటే, అంత మరుకుగా పనిచేసే వీలుంటుంది గనుక, దీనినొక సవాల్‌గా స్వీకరించి తమ తమ యంత్రాంగాలను సన్నద్ధంచేసుకుంటూ ఎన్నికల సమరంలోకి దూకడమేమంచిది.

ఈ జరుగబోయే ఎన్నికలలో గెలుపు ఓటమీలు గురించి ఇప్పుడప్పుడే ఎవరూ చెప్పలేరు కాని గత 18 నెలలుగా రాజకీయంగా, ఆర్థికంగా ప్రభుత్వం సాధించిన అభివృద్ధి, పాలక పక్షం విజయానికి దోహదం కావచ్చునని కొనడంలో సందేహం లేదు. అయినా ప్రతిపక్షాలు కూడా, ఇదివరకటి ఎన్నికలలో కలిగిన అనుభవాలను గుణపాఠాలుగా స్వీకరించి, నిర్దిష్టమైన పద్ధతిలో వ్యవహరిస్తే అవి కూడా తగినన్ని స్థానాలు గెల్చుకోగల అవకాశం లేకపోలేదు. అదంతా ఆ పార్టీలు ప్రకటించే కార్యక్రమాలపైనా, అవి విలబెట్టే అభ్యర్థులపైనా ఆధారపడి ఉంటుంది.

ఆకాశవాణి

గురువారం, జనవరి 20

విజయవాడ

ఉ. 5.55 సంగీతాలాపన 6.05 భక్తి గీతం 6.10 భక్తిరంజని 6.40 సుప్రభాతం 6.45 పాటలు 6.55 జిల్లా వార్తలు 7.15 వ్యవసాయం 7.30 సంగీతం 7.45 బ్యాంకు పొదుపు 8.00 వార్తలు

మ. 11.45 సంగీతాలాపన 12.05 నాట్యం 12.40 కార్మిక కార్యక్రమం 1.00 ఛాయాగీతి 1.20 పిల్లలకు 1.30 గేయం 2.10 పుస్తకాలు

సా. 3.15 యువవాణి 5.30 సంస్కృత పాఠం 6.05 కథలు 6.30 యువవాణి 7.15 పంచదశి 8.00 [illegible] 8.15 [illegible] 9.15 చదువు 9.30 గీతాలు 10.30 ప్రసారమవుతాయి.

విశాఖపట్నం

ఉ. 6.00 సంగీతాలాపన 6.05 భక్తి రంజని 6.30 సుప్రభాతం 6.45 పాట 7.00 పద్యాలు 6.55 జిల్లా సమాచారాలు 7.45 ఆరోగ్య 9.00 ప్రత్యేక ప్రకటనలు మ. 12.05 మధుమంజరి 1.00 గానం సా. 5.45 గానం 6.05 స్థానిక ప్రకటనలు 6.25 ప్రత్యేక ప్రకటనలు 6.35 మనోరంజని 7.15 పల్లెసీమలు 8.15 దేశభక్తి 8.30 స్వరమాధురి 9.30 గీతాలు 9.45 బాలబాలికలు—నాటకం 10.30 ప్రసారమవుతాయి.

విశాఖపట్నం

ఉ. 6.00 సంగీతాలాపన 6.05 భక్తి రంజని 6.30 సుప్రభాతం 6.45 పాట 7.00 పద్యాలు 6.55 జిల్లా సమాచారాలు 7.15 [illegible] 7.45 బ్యాంకు పొదుపు 8.00 వార్తలు

మ. 11.45 సంగీతాలాపన 12.05 నాట్యం 12.40 కార్మిక కార్యక్రమం 1.00 ఛాయాగీతి 1.20 పిల్లలకు 1.30 గేయం 2.10 పుస్తకాలు

సా. 3.15 యువవాణి 5.30 సంస్కృత పాఠం 6.05 కథలు 6.30 యువవాణి 7.15 పంచదశి 8.00 [illegible] 8.15 [illegible] 9.15 చదువు 9.30 గీతాలు 10.30 ప్రసారమవుతాయి.

కర్నీపాలు విక్రయించిన నేరానికి వేయిరూపాయల జరిమానా : 6 నెలలశిక్ష

విజయవాడ, జనవరి 19: కర్నీపాలు విక్రయించిన నేరానికి ఇద్దరు వ్యాపారస్థులకు మూడు నెలల శిక్షతో పాటు వేయి రూపాయల జరిమానా విధిస్తూ ఇక్కడి మెట్రోపాలిటన్ మేజిస్ట్రేటు శ్రీ టి. సుబ్బారావు తీర్పునిచ్చారు.

మాదకద్రవ్యాల నివారణ ఇన్స్పెక్టర్ శ్రీ టి. సత్యనారాయణ మరి కొందరు దాడులు చేసి

వెండి, బంగారం ధరలు

జనవరి 19

బొంబాయి మార్కెట్టు :	
బంగారం ఔన్సు	రు. 574.00
వెండి ఔన్సు	రు. 1208.00
కలకత్తా మార్కెట్టు :	
వెండి భార	రు. 1210.00

20 ఏండ్లు నిండిన కర్నూలు మెడికల్ కాలేజి

[జనవరి 20వ తేదీ కర్నూలు వైద్య కళాశాల 20వ వార్షికోత్సవం జరుపుకుంటున్నది. ఇదే రోజున వార్షిక వైద్య—నిర్వాహక ప్రదర్శన కూడా ప్రారంభిస్తున్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఈ వ్యాసాన్ని ప్రచురిస్తున్నాము—సం.]

కర్నూలులో వైద్యకళాశాల ఆవశ్యకతని 1955 లో అప్పటి ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. 56 అక్టోబర్ లో ఈ కళాశాల కోసం 90 మంది విద్యార్థులను గుంటూరు వైద్య కళాశాలలో చేర్చుకున్నారు. ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తర్వాత రాజధానిని కర్నూలు నుండి హైదరాబాదుకు మార్చారు. భాగీ అయిన పెక్రటేరియట్ భవనాన్ని వైద్యకళాశాలకు కేటాయించారు. హంద్రి నది ప్రక్కన మాజీ ఎమ్మెల్యే క్వార్టర్సు, స్టేట్ గెస్ట్ హౌస్‌ను విద్యార్థి, విద్యార్థినుల హాస్టళ్ళుగా చేశారు.

1957 లో కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి ఈ భవనాలను లాంఛనపూర్వకంగా ప్రారంభించారు. గుంటూరులో చేర్చుకున్న విద్యార్థులను కర్నూలుకు తరలించారు. ఆ సహాయానికి అప్పట్ పేషంట్ బ్లాక్ నిర్మాణం పూర్తయింది. అప్పటి ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ టి. కె. విశ్వనాథం దీని ప్రారంభం చేశారు. ఔట్ పేషంట్ బ్లాకు 1960 లో నిర్మించారు. 1967 లో సైన్సు బ్లాకు ప్రారంభించబడ్డాయి.

కళాశాల మొదలైనప్పటి నుండి పాత సేరిచుట్ భవనంలో నడుస్తున్నది. ఈ కళాశాల 1961 లో ఒక కేంద్ర పరిశోధనను నిర్మించింది. 1964, సెంట్రల్ వర్క్‌షాపును నిర్మించింది.

ప్రస్తుతం పున్న విద్యార్థుల హాస్టల్‌లో 300 మంది నివాసానికి అవకాశం వుంది. 75 మంది విద్యార్థినులకు హాస్టల్‌లో వసతిసౌకర్యం వుంది.

50 అడ్మిషన్లతో మొదలుపెట్టబడిన కళాశాల ప్రస్తుతం 100 నుంచి 150కి పెరిగింది. తర్వాత 120 మంది విద్యార్థులకు తగ్గించారు.

1961 నుంచి కళాశాలలో పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సు ప్రారంభించబడింది.

అధ్యయన కళాశాలకు అనుబంధంగా ప్రభుత్వ ఆస్పత్రి వుంది. 1852 లో ఈ ఆస్పత్రి స్థాపించారు. 1955లో దీనిని అభివృద్ధి చేశారు. 1964 నాటికి అవుట్ పేషంట్ బ్లాకు నిర్మించారు. పూర్వం చీఫ్ ఇంజనీర్ భవనాల్లో, ప్రసూతి విభాగం వుంది. తర్వాత క్షయ వార్డును కూడా నిర్మించారు. ఇప్పుడు ఈ ఆస్పత్రిలో మొత్తం పడకలు 790. అంటురోగాలు, పోస్ట్‌మార్టం మొదలైన విభాగాలను రాష్ట్రమంత్రి శ్రీ జలం నరసింహారావు ప్రారంభించారు. కుష్ఠురోగ ఉపశమన విభాగానికి భవనం నిర్మాణంలో వుంది.

ఈ ఆస్పత్రిలో పడకలను 1000కి పెంచవలసిన అవసరం ఎంతయినా వుంది. ఈ పడకలను పెంచినప్పుడు భవనాలను కూడా అభివృద్ధి చెయ్యవలసి వుంటుంది. ఆస్పత్రికి సంబంధించిన వర్క్‌షాపు, మెడికల్ రికార్డ్స్ డివిజన్, స్టీమ్‌లాండ్రీ మొదలైనవి విస్తరణ పథకం క్రింద చేర్చవలసి వుంది.

కళాశాల ప్రారంభమైన తర్వాత మొదటి స్పెషల్ ఆఫీసర్‌గా డా. సి. వెంకట రామయ్య పని చేశారు. తర్వాత ప్రిన్సిపాల్ అయ్యారు. తదనంతరం డాక్టర్ కె. రమేష్‌పాయ్, డా. ఎస్. వెంకటేశ్వర్లు, డా. కె. కోదండరామయ్య, డా. సి.భాస్కర రెడ్డి, డా. వి. ఎ. రామమూర్తి, డా. హరవాద్ ప్రిన్సిపాల్‌గా పని చేశారు.

డా. ఎస్. ఎస్. హుస్సేన్, డా. కె. రమేష్‌పాయ్, డా. రాఘవేంద్రరావు, డా. బి. షణ్ముఖేశ్వరరావు, డా. బి.చంద్రపతినాయుడు డా. ఎస్. సినాకపాణి, డా. వీరభద్రరెడ్డి, డా. జె. హరివరప్రసాద్ ఆస్పత్రికి సూపరింటెండెంట్లుగా పని చేశారు. ప్రస్తుతం డా. కె. బి. కృష్ణమోహన్ సూపరింటెండెంట్‌గా వున్నారు.

- ఆంధ్రపత్రిక విలేఖరి

దర్బారులో పాలుగొంటున్న ఆదివాసులు

కేస్లపూర్ నాగోబా జాత్రా

ఆదిలాబాదులో ఆదివాసులు అధికంగా ఉన్నారు. వీరిలోగోండు ఆది ఎక్కువ శాతం. వీరి జనాభా ఒక లక్షా అరవయి తొమ్మిది వేల వరకు ఉంది. వీరి తరువాత కోయలు, ప్రధానులు, ఆంధ్రులు తోటివి.

ఏటా జరిగే "కేస్లపూర్ నాగోబా జాత్రా చాల విశిష్టమైనది. నాగోబా గోండుల నాగదేవుడు. 1947 లో సంప్రదాయ శాస్త్రజ్ఞుడు, డా. హెయిమెన్ డార్ఫ్ (విజాతుడు సంపాదారు కూడా) దర్బార్ పద్ధతిని తిరిగి ప్రవేశపెట్టాడు. ఈ సందర్భంలో ప్రభుత్వంవారూ, ఆదివాసులూ సమిష్టితంగా వెలగబూనికి అవకాశం ఉంటుంది. ఈ జాతర ఒక చక్కటి సాంస్కృతిక విషయం. దీనిని చూడటానికి ఎందరో ఎన్నో చోటుల నుంచి వస్తూ ఉంటారు.

జాతర చేయించే మెస్రాం పూజారులు కూడా గోండులే. ఇది పుష్య అమావాస్యనాడు జరుగుతూ ఉంటుంది. జాతరకి కొన్నిదినాలముందే ఎందరో పొగపుతారు. పూజారులు నదికి పాలు, తక్కెర, నెయ్యి నైవేద్యం పెడతారు. పాము రాగానే వారి మీద కప్పిన తెల్ల వస్త్రం వంగకి లేస్తుంది. నాగోబాని చూసిన తరువాతనే ఇతరులు పూజలు మొదలు పెడతారు.

కొత్తగా పెళ్లి అయిన అడపిల్లలు గుడి దగ్గరే ఉంటారు. వారి కోసం పూజారులు "భేటి కోరియాక్" అనే పూజ చేస్తారు. దాని తరువాత వైవాహిక సంప్రదాయాలని తెలుసుకున్నవి అడపిల్లలు నాగోబా గుడిలో పూజలు చేస్తారు.

నాగోబా పూజ అనంతరం పూజారులు నందిపూజ కూడా చేస్తారు. ఇది "షాంపూర్ ఆ చేట జరుగుతుంది. ఒకప్పుడు ఏడుగురు మెస్రాం పూజారులు పదిలిపెట్టిన అంబోతు ఒక షాంపూర్ తెరువు సాలంలో మేస్తూ ఉండగా "కోరే తెనువిషి దానిని చంపి వేశాడుట. ఆ అంబోతు వెంటనే శిలగా మారిపోయిందిట.

దర్బార్ అధ్యక్షతని సాధారణంగా జిల్లా కలెక్టరు నిర్వహిస్తూ ఉంటారు. దర్బార్ సభలు అయిపోయిన పిదప సాంస్కృతిక ప్రదర్శనలు ఉంటాయి. వీటిలో పశు ప్రదర్శనలు, రంగీ నాట్యాలు, తెప్పకోతలవి. బహుమతులు పంచి పెడతారు.

ఈ సంవత్సరం జాతరకి డా. హెయిమెన్ డార్ఫ్, శ్రీ శర్మ (శాంతి భారత ప్రభుత్వంలో పని చేసే తెగల—నిపుణులు) రావచ్చు. ఇది జరిగే తేదీ 19—1—1977. దర్బార్ తేదీ 21—1—47.

డి. వి. గోపాలరావు (రచయిత, ఆదిలాబాదు జిల్లా ప్రజాసంబంధాధికారి)

అయోధ్యకాండ

యాబుజాల పద్మనాభస్వాము

58వ సర్గ

ప్రత్యాప్తస్తు యదా రాజా
మోహోత్సృత్యాగతః పునః
ఆధ్యాయోపవనం సూతం
రామవృత్తాంత కారణాత్ 1

సుమంత్రుడూ తగిన ఉపచారాలు చేశారు. కొంత సేపటికి దశరథుడు మూర్ఛనుంచి మేలుకున్నాడు. సూతుణ్ణి చూసి రామ వృత్తాంతం విని కోకిలతో దగ్గరకు రమ్మని పిలిచాడు.

అభిషేకో మహారాజం
కృతాంజలి రుపస్థితః
రామమేవాను శోచంతం
దూరాత్ సమ్యస్వమబ్రవీత్ 2

పుత్రం పరమ సంతప్తం
సమగ్రమ మివ ద్విపం
వివిధ్య సంతంధ్యాయంత
మస్య స్థమివ కుంజరమ్ 3

సారథి దగ్గరగా వెళ్లాడు. దశరథుడు దయనీయ స్థితిలో ఉన్నాడు. ఆతని హృదయములో రాముడు, నోటి మాట రామనామం. అప్పుడు పట్టుకొని తెచ్చిన ఏనుగులాగా, చెప్పరాని ఏదో వ్యాధితో బాధ పడుతూన్న ముసలి ఏనుగులాగా నిట్టూర్పులు విడుస్తున్నాడు. నలనల మరుగుతూన్న గుండెల్లోంచి వచ్చే ఆ ఊర్పు గాలి మంటలు రుస్తుతూంది. . సుమంత్రుడు చేతులు జోడించి దగ్గరగా నిల్చున్నాడు.

[ప్రాణమానుడైన కొడుకుని ఎడబాసిన ముసలి రాజు పడుతూన్న బాధ ఏనుగు పోలికలో గ్రహించవలసి ఉంది.

(సశేషం)

హెల్మెట్ ఎందుకు?

అర్యా, రోడ్డు ప్రమాదాలలో తలకు గాయాలు తగులుట ఎక్కువైనందున రక్షణగా మోటారు సైకిలిస్ట్‌లకు హెల్మెట్ ధరించుట ప్రభుత్వము నిర్బంధము చేయుట సమంజసమైనప్పటికీ దానివలన వీరికి ఇదొక పెద్ద భారంగా పరిణమించినపుడు పై నిర్బంధము సడలించుట ఉత్తమము కాగలదు. ఇదివేలమంది ప్రమాదము సంభవించినపుడు మరియు శిరస్సునే కాపాడగలదు. కాబట్టి అసలు ప్రమాదాలు సంభవించకుండా ట్రాఫిక్ నిబంధనలను కట్టుదిట్టంచేసి, లారీలవలె ఇతర వాహనాలకు బ్రేక్ ఇన్‌స్పెక్షన్ నిర్బంధం చేస్తూ వీలైతే వారందరికీ ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహిస్తూ అనేకమైన చర్యలు గైకొనుట ద్వారా నివారించుటకు ప్రయత్నించుట అవసరము.

అలంగీర్ బాషా, జయా యిండస్ట్రీస్, తణుకు, ప. గో. జి.

పెద్దహోతూరులో

అర్యా, మా ఊరికి వర్షములు లేవు. ఏడో వర్షము కురిసినకొద్ది తేమలోనే విత్తనములు విత్తినాము. కాని విత్తనము పడి నప్పటి నుండి వర్షము సరిగా కురియలేదు. అందుచేత పైరులు బాగా ఎండిపోయి ఒక్క పంటకూడా చేతికి రాలేదు. మరియు చాలా భూమి విత్తనము పడలేదు. ప్రజలు పనులులేక చాలా కష్టపడుచున్నారు. దాదాపు 6, లేక 7 వేల జనాభాకల మా ఊరిలో యిప్పుడు 3, 4 వేల మంది జనాభా కూడలేరు. ప్రభుత్వము కొన్నిచోట్ల పనులుకల్పించి బీదలనురక్షించుచున్నది. కాని మా ఊరికి, మరియు మా చుట్టుముట్లు పల్లెలకు పనులుకల్పించలేదు. అందుచేత ప్రభుత్వమువారు మా మీద దయయుంచి మాకు పనులుకల్పించి మా కష్టములను అదుకొందురని వేడే వేడే కోరుచున్నాము. మరియు మా ఊరి మంచినీటి ట్యాంకు కట్టించి రెండుసంవత్సరములయినది. ఇంతవరకు నీటినన్నైనా లేదు.

అబ్దుల్‌రజాక్, పెద్దహోతూరు
ఆలూరు తాలూకు, [కర్నూలు].

టెలిఫోన్ సమస్య

అర్యా, ప్రకాశంజిల్లా కనిగిరిలో 40 పోస్టు పుండి పున్న అవసరానికి ఉపయోగపడుటలేదు. కాని ప్రతివారు పోస్ట్ డబ్బులు చెల్లించుటయేగాని ఉపయోగపడుటలేదనిపించుట దుర్లభం. యిక్కడ ట్రంక్ బుకింగ్ ఆఫీసు పెట్టుట అత్యవసరమైనది. దీనికితోడు టెలిగ్రాఫ్ లైన్లు అవసరానికి వుండుట మనేది అరుదు. పోస్టాఫీసుకు ఎప్పుడు పోయినా లైన్లు చెడిపోవుటయే జరుగుచున్నది.

జిల్లా వెంకటేశ్వర్లు, కరస్పాండెంట్, కళాభారతి విద్యాపరిషత్, కనిగిరి, ప్రకాశం

శోతల విన్నపము

అర్యా, నివిధభారతి వాణిజ్య విభాగం హైదరాబాద్‌వారు ప్రసారంచేయు "ఇనరంజని" తెలుగు సినిమా పాటల గురించి నేను, మరియు నా సోదర శ్రోతలు ఆంధ్ర పత్రిక [దిన] ద్వారా చేసిన విన్నపములన్నియు వృథా అయినవి. ఈ లేఖలు వారి దృష్టికి అనినవోలేవో ? కాని మానవుడు ఆశజీవి కనుక వరల ఈ లేఖ ద్వారా విన్నవించుకుంటున్నది ఏమనగా జనవరి 1977 నుండి శుక్రవారం తాము విడుదల కాని చిత్రాల పాటలపై విధించిన నిబంధనను సడలించినారని తెలిసినది. కనుక ఈచూతన సంవత్సరారంభంలో అభిరుచికోరే మావంటి శ్రోతలను యికపై పూర్తిగా నిరుత్సాహపరచక పాత క్రొత్త సినీగీతాలకు మరియు సంక్లిష్ట శబ్ద చిత్రాలను ఒక నిష్పత్తిలో ప్రసారంచేసి మమ్ము మాతోటి సోదరులను అనందింప చేయగలరనిఆశిస్తున్నాను.

జె. ఎస్. రామకృష్ణ, ఇం.నెం. 49 స్పెషల్ 'ఏ' సి. ఐ. టి. కాలని, పాతమలక్ పేట, హైదరాబాద్.

ఎవార్డులు

అర్యా ! డిశంబరు 29 పత్రికలో తిరుమలదాసుగారు "సాహిత్య అకాడమీ అవార్డులు అని రాసిన విషయాలు జరుపన్నాయి. నిజమే 1976వ సంవత్సర మునకు తెలుగు భాషలో ఏ పుస్తకానికి బహుమతి రాకపోవడం శోచనీయం. కేంద్రం ఈ మధ్య తెలుగు వారిపై కన్నెర్రగా ఉంటోంది. 1974వ సంవత్సరమునకు తెలుగులో ఉత్తమ ప్రాంతీయ చిత్రం అవార్డు రాలేదు. అట్లాగే పాండే సినిమాలు వచ్చాయి. అయినా అవార్డు రాలేదు. మళ్ళీ ఇప్పుడు సాహిత్య అకాడమీ అవార్డు ఏ తెలుగు పుస్తకానికీ రాలేదు. కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు నిర్ణయంలో ఒకానొక సంభ్రమం గమనించాలి. రచయితలే పోటీకి తమ పుస్తకాలను పంపుకు చదవకూడదు? అయినా మన తెలుగు సాహిత్యము కొంత అభివృద్ధి చెందాలి.

జి. వి. శేషు, 62—బి, అశోక్ నగర్, ఏలూరు 534002.

వికారాబాదులో

అర్యా, నేను హైదరాబాదు జిల్లాలోని వికారాబాదులో ఉద్యోగం చేస్తూ మా చిన్నమ్మ ఇంటిలో ఉన్నాను. నేను వికారాబాదులో ఉంటున్నాను కనుక కొన్ని విషయములను తెలుపుకొనుచున్నాను. మా వికారాబాదులో 12 వేలకు పైగా జనాభా సంఖ్య కలదు. అది ఒక ఒక్కనను కూడాను. కాని అక్కడ బస్‌స్టాండు అనునది ఉన్నది కాని అక్కడ బస్సు మాత్రము వచ్చి నిలబడి పోవుటకు రోడ్డు మాత్రము ఉన్నది కాని ప్రయాణికులు నిలబడుటకు ఒక బస్సు స్టాటు ఫారము లేదు. కూర్చొనుటకు కుర్చీలు అనగా సిమెంటు అరుగులు అనునవి లేవు. ఎండకు అలాగే నిలబడి, వానకు అలాగే తడిసి ప్రయాణికులకు చాలా ఇబ్బందిగా ఉన్నది.

పి. జె. నిత్యానందము, గుత్తి తాలూకా, గుంతకల్, ఆంధ్రప్రదేశ్.

లొద్దిపలి విద్యార్థులఇబ్బంది

అర్యా! నేను కర్నూలు జిల్లా కర్నూలు తాలూకాలోని లొద్దిపల్లి ఉన్నతపాఠశాలలో 10వ తరగతి చదువుకొనుచున్నాను. నేనువాలాంటివిద్యార్థి, విద్యార్థినులువేరువేరు గ్రామముల నుండి 9 గంటల 30 నిమిషములకు వచ్చుటకు చాలా కష్టముగా నున్నది. మాకు 12 గంటల 40 నిమిషములకు పాఠశాల వదిలెదరు. మాకు 1 గంట మాత్రమే విశ్రాంతి యున్నది. మరల 1 గంట 40 నిమిషములకు పాఠశాల ప్రారంభమగును. 5 గంటలకు పాఠశాల వదిలెదరు. మేము మా గ్రామములకు 5 మైళ్ళు నడచి పోవుటకు చాలా కష్టముగానున్నది. వర్షము వచ్చినపుడు మేము మా గ్రామములకు పోవు సరికి రాత్రి 7 గంటలగును. పై విషయమునైన ప్రభుత్వమునకు తెలియ జేయగలరని ప్రార్థిస్తున్నాను.

రామచంద్రారెడ్డి, చిట్ల గిద్దారెడ్డి కమాటుడు, హొన్నవానిపల్లె, పీలర దొడ్డపుటము, లొద్దిపల్లె.

చిరుసంధ్య

సంధ్య నుందారకాంతులు
ప్రజమిసై చిమ్ముమండ
లేతముంగురులుహోలె
చీకట్లు యదనిపై జాలువార
లోదాడ లందాయని
గొంతెత్తి యార్చుమండ
నీలమేఘాలతో మిరిందు
పట్టులు తరలిపో
సుమధ సిందర్యమిగా
నెమరుంచుత్తు లొప్పారుమండ
చిట్టు చూడంగ యింతయా
నావలు పొంగుచుండ
అయ్యబోలెంతో మనిటికో ?
సుజనుండ్యలోన.

— శ్రీహరి

లేఖలు

మాడూరి సమస్య

ఈ క్రింది మాలలు దరువులు పంపిన వారంతటికీ ఒకసారి లోబాలం పాటు ఆంధ్రపత్రిక ఉచితంగా పంపుతాము. పూర్వార్థాన్ని బట్టి విజయవాడ, హైదరాబాదు ఎడిషన్‌లలో ఏదోఒకటి పంపగలము.

జెడ్‌చర్ల సమస్య

మా ఊరిలో పోస్టు ఉంది. కాని దాంట్లోకి ఎవరు వెళ్లరు.

ఎస్. జగన్‌మోహన్‌గౌడ్, కె. ఎస్. కిష్ణయ్య గౌడ్, జడ్ చర్ల [మహబూబ్ నగర్] 509301

కలిదిండిలో

మా ఊరికి పంచాయతీ ఉంది. బందిల దొడ్డి లేదు.

పెరుమాళ్ల అదినారాయణరెడ్డి, కీర్ అచ్చపురెడ్డి, కలిదిండి పోస్టు, కైకలూరు తాలూకా, [కృష్ణా].

ఎర్రపల్లెబడి

మా ఊరి పంచాయతీకి బడి భవనం లేదు. తరగతులు ఆలయంలో జరుగుతున్నాయి.

మారేపల్లి నరసింహారెడ్డి, ఎర్రపల్లె, బొంతపల్లె పోస్టు, కదిరి తాలూకా, [అనంతపురం]

సినీతార 'హాడ్డీ' సజీవమే!

హైదరాబాద్, జనవరి 18 : "హాతీ మేరేసాతీ" చలన చిత్రంలో తన పాత్ర ద్వారా దేశంలో ప్రేక్షకులను ఉర్రూతలూగించిన రాము అనే ఏనుగు మరణించిందని కొల్హాపూర్ నుంచి వచ్చిన వార్తను, ప్రస్తుతం యిక్కడ ప్రదర్శన జరుగుతున్న గ్రేట్ ఓరియంటల్ సర్కస్ మేనేజర్ శ్రీ ఎం. నందన్ నేడు ఖండించారు.

"హాతీవే రేసాతీ" లో నటించిన రామును తాము ఆ చిత్రంలో నటించడానికి ఎరువిచ్చామని, ఆ ఏనుగు ఎప్పుడు తమ వద్దనే ఉన్నదని, గ్రేట్ ఓరియంటల్ సర్కస్ ప్రదర్శనల్లో అది ప్రతిరోజు వందలాది హైదరాబాద్ వాసులను ఆనంద పరుస్తున్నదని ఆయన ఒక ప్రకటనలో తెలియ జేశారు.

శిక్షణ పొందిన "రాము" యిటీవల శ్రీ సంజయ్‌గాంధి హైదరాబాద్ వచ్చినప్పుడు ఆయనకు పూలమాల వేసిందని కూడా శ్రీ నందన్ తెలిపారు

లేఖలు

విఫలం

20-1-1977 గురువారం

★ మేషం:— వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులు కలుసుకొంటారు. సాటివారితో గౌరవం లభిస్తుంది.

★ వృషభం:— అనుకూలమైన వార్తలను వింటారు. ఆరోగ్యం బాగుంటుంది. దీర్ఘకాలికపోట్లో పెట్టుబడులు.

★ మిథునం:— మీ ప్రయత్నాలకు లాభకాలు వస్తాయి. సాహసిక వ్యవహారాల్లో నిష్ణాంతులగుదురు.

★ కర్కాటకం:— రాబడికి డబ్బు సమయానికి అందగలదు. బంధుమిత్రులను కట్టుకొంటారు.

★ సింహం:— అవసరమైన సందేశాలు కలుగుతాయి. వ్యాపారంలో సాటివారి పోటీ పెరుగుతుంది.

★ కన్య:— విద్యావైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. సాహసిక వ్యవహారాలు బాగుంటాయి.

★ తుల:— ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు. ప్రయాణాలు వాయిదా పడతాయి.

★ వృశ్చికం:— వ్యాపారంలో సాటివారి పోటీ తగ్గుతుంది. శుభకార్యాల విషయంలో అభివృద్ధిని సాధిస్తారు.

★ ధనుస్సు:— మీ ఆలోచనలు ప్రయోజనకరంగా ఉంటాయి. విద్యావైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది.

★ మకరం:— వృత్తిలో ఆదాయం బాగుంటుంది. సాంఘిక కార్యక్రమాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి.

★ కుంభం:— కుటుంబ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది. మీ తాలూకు పనులు పూర్తవుతాయి.

★ మీనం:— మీ కార్యక్రమాలు నిరాటంకంగా నెరవేరుతాయి. సాహసిక వ్యవహారాలు లాభిస్తాయి.

— మహేష్.

కాళేశ్వర క్షేత్ర జీర్ణోద్ధరణ నిధి

విజయవాడలో

ప్రారంభ నిల్వ	రు. 13,458.16
శ్రీ సలాది మ రశీకృష్ణ, విజయనగరం	10.00
మొత్తం	13,468.16

చిత్ర సమీక్ష

మానమ్

చేసిన తప్పులు గుర్తించి, దాని నుండి పిల్లలు కొనడంలోనే ఒక వ్యక్తి గొప్పతనం ఇమిడి వుందనే విషయాన్ని సునిశితంగా పట్టిస్తూ వారి మానమ్ [తరుణం] చిత్రం చాటి చెబుతుంది.

అమరనాథ్ గిల్ మంచుల కంపెనీ లోపల మాని, గొప్ప వైద్యుడు. 20 ఏండ్ల తరువాత విక్రాంతి కోసం డార్జిలింగ్ వస్తాడు. డార్జిలింగ్‌లో విద్యార్థిగా వున్న సమయంలో అమరనాథ్ చందా అనే యువతిని ప్రేమిస్తాడు.

దక్షిణ మధ్య రైల్వే

1977 జనవరి మరియు ఫిబ్రవరిలో అలహాబాదునందు జరిగే పూర్ణ కుంభమేళ

గంగ యమున మరియు నమ్మతి నదులు సంగమించిన అలహాబాదునందు పూర్ణ కుంభమేళా జరుగుచున్నది. 1977 జనవరి 5వ తేదీన మొదటి స్నానాల రోజు మరియు 1977 ఫిబ్రవరి 4వ తేదీన ఆఖరు స్నానాల రోజు.

అలహాబాదు ప్రాంతములో ఈ దిగువ తెలిపిన స్టేషన్లకు దూరప్రయాణ టికెట్లు 31—1—1977 నుండి 18—2—1977 [రెండు రోజులు కలిపి] వరకు (i) డ్యూటీపై గల మిలిటరీ అధికారులు (ii) మారు సంపత్తులకు లోనై పిల్లలు, (iii) ఉత్తర్వులపరకే ప్రయాణించు వైద్య, ఆరోగ్య శాఖ కుటుంబనియంత్రణకు వెళుచు వైద్యులు, అసిస్టెంట్ లేక జాయింటు వైద్యాధికారులే సంతకములేసిన పిలిచిన సమీక్షించు వ్యక్తులు తప్ప లైటు ద్వారా ప్రయాణములేయగ ఏ వ్యక్తి అయినా కూడా ఇంజక్షను చేయించుకొని, సదరు విషయములు తెలుపు సరి ఫికేటును వైద్యాధికారి లేక ఆరోగ్య శాఖ వైద్య అధికారి లేక కాంటోన్మెంట్ హెల్త్ ఆఫీసర్ లేక ప్రభుత్వ సర్వీసులో గల ఐ ఎం ఎస్ లేక ఎకనమిక్ అఫీసరు లేక స్థానిక సంస్థ లేక ఏదైనా రాష్ట్ర వైద్య సంస్థలో నమోదు కాబడిన మోడరన్ మెడిసిన్ [అలోపతి రిజిస్టర్డ్ మెడికల్ ప్రాక్టీషనరు మరియు గౌరవ కార్యదర్శిచే సంతకము చేయబడిన లేక ఇండియన్ మెడికల్ అసోసియేషన్ యొక్క స్థానిక బ్రాంచి అధ్యక్షుని సంతకం మరియు ఆ అసోసియేషన్ ముద్రతో గల సరి ఫికేటును పొంది ఉండవలెను. ఈ ఇంజక్షను 1976 డిసెంబరు 1వ తేదీ ముందుగా చేయించుకుని ఉండవలెను.

1.	బమ్రౌలి	10.	ప్రయాగ్ ఘాట్
2.	ముజేదార్‌గంజ్	11.	ఫిఫుండు
3.	అలహాబాద్ జంక్షన్	12	పిపిత్
4.	చిర్గాకీ	13.	ఖజరగాంజ్
5.	నయిని	14	అలహాబాదు సిటీ
6.	కార్వా	15	జాసీ
7.	తర్వాలు	16	దారాంజ్
8.	పరైగాపాల్	16.	రామనాథ్‌పూర్
9.	ప్రయాగ్.		

ఇంజక్షన్ సరి ఫికేటు దాఖలు సరుచుకుండా పైన తెలిపిన సేవన్‌లకు రైల్వే వారు ప్రయాణీకులకు టిక్కెట్లను జారీ చేయరు. అసక్తి గల ప్రయాణీకులు కలరా నిరోధపు ఇంజక్షన్లు వేసుకొని సదరు విషయమున తెలుపు సరి ఫికేట్లను బుకింగ్ కౌంటర్ల వద్ద దాఖలుపరచి టిక్కెట్లను పొందవలసిందిగా కోరబడుచున్నారు.

పైన తెలిపిన సేవన్లకు పైగా ప్రయాణము చేయవలసిన టిక్కెట్లుగల వ్యక్తులు పైన తెలిపిన సరి ఫికేటు లేక పైన తెలిపిన 3 వర్గాలలో దేనికైనా చెందిన వారైతే తప్ప, పైన చెప్పిన కాలపరిమితిలో పైన తెలిపిన సేవన్లలో దేనియందు గాని ఆగుటకు అనుమతింపబడరు.

మేళా జరుగు ప్రాంతములో డ్యూటీలో గల పోలీసుశాఖ వారి లేక ఆరోగ్య శాఖకు చెందిన వారు అడిగినచో సదరు సరి ఫికేటును ప్రతి వ్యక్తి దాఖలు పరచవలెను.

ప్రయాణికుల శ్రేయస్కరం తిరుగు ప్రయాణపు టిక్కెట్లు కూడా జారీ చేయబడును.

చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంట్

PUB 387/76.77. సికింద్రాబాదు.

నాగార్జున యూనివర్శిటీ

చిట్ టెండరు నోటీసు

దిగువ పేర్కొనబడిన పనులకు రిజిస్ట్రార్‌చే సీలువేయబడిన టెండర్లు తేదీ 4 2—1977 మధ్యాహ్నం 3—00 గంటల వరకు స్వీకరించబడి, అదే రోజున సాయంత్రం 4—00 గంటలకు తెరువబడును. టెండరు షెడ్యూల్సు రిజిస్ట్రార్ ఆఫీసులో 26—1—1977 నుండి పనివేళలు రోజులలో అమ్మబడును.

క్రమ నెం.	పనివివరము	ఇ.ఎం.డి	పని పూర్తిచేయు గడువు	కాంట్రాక్టు తరహా	టెండరు షెడ్యూల్ ఖరీదు
1.	కొబ్బారు, వందివెలుగు, హాను మాన్‌పారెం, ఎనమలకుదురు, పోతూరు, మాతిక్కి, సూరాయి పాలెంనుంచి మన్నులోచేయబడిన ఇటుకలనన్లయి [23రంధ్రాలు]	3 నెలలు	ఎల్.ఎస్ షెడ్యూల్ కాంట్రాక్ట్		రూపాయి 5—00
2	పేరేచర్ల క్వారీనుంచి గ్రైనేట్ రవ్వస్టోన్ [కంకర] పన్లయి.	1 నెం	ఓటో		5—00
3	1½ అం. మందంగల ఫ్లష్‌డోర్ షట్టర్లు ముందువైపు టేకు వెనిర్ ఫినిషింగ్‌తోను మిటా రోజ్ వుడ్ విప్పింగ్‌తోను 4అ 2అం. × 7అ.4అం 2అ. 8అం. × 7అ.4అం, మరియు 3అ 2అం × 7అ.4అం. పైజాలలో	2 నెలలు	ఓటో		10—00
4	సిరామిక్ టైల్స్‌గ్లేజ్ 3అ.6అం × 4అ 6అం 2అ. 6అం × 4అ 6అం. రెండు బర్నర్లుతో మరియు వెంటి లేటర్స్ గ్లేజ్ మరియు టాప్ హంగ్ స్టైలు 2అ6అం × 2అ6అం.	2 నెలలు	ఓటో		10—00
5	100 మంది పిల్లలకొరకు ఎలక్ట్రిక్ కిచెన్ నెం. 1 నిర్మాణం	1700	5 నెలలు	ఓటో	15—00
6	100 మంది పిల్లలకొరకు ఎలక్ట్రిక్ కిచెన్ నెంబర్ 2 నిర్మాణం	1700	5 నెలలు	ఓటో	15—00
7	100 మంది స్త్రీ విద్యార్థినులకు ఒక బాత్‌రూమ్ నిర్మాణం	1700	5 నెలలు	ఓటో	15—00
8	25 ఎం.ఎం, 37.5 ఎం.ఎం. 50ఎం.ఎం, 62.5 ఎం. ఎం. 75ఎం ఎం.ఎం.స్టీలుపైపులకొరకు	—	—	—	—
9	ఫిలడెల్ఫియా టిలుచెట్ల నర్సరీ నాటడం కన్సల్టెంట్	—	—	—	—
10	కిలో చొప్పున మిలాటరు రెల్లు నాటడం కన్సల్టెంట్	—	—	—	—

గమనిక [1] 3, 4 అంశములకు మాత్రం టెండరులో పాల్గొనదలచిన వారు ఉత్తరి లోపునకు బదులుగా పరిమళ్ళ పత్రాలను మాత్రమే టెండరులో వ్రాయవలెను.

[2] పైన తెలిపిన టెండరు షెడ్యూలు ఆఫీసు పనివేళలలో వారము రోజులలో [3] పైన తెలిపిన షెడ్యూలు, ఆఫీసు సేల్ షెడ్యూలు మరియు టెండరు షెడ్యూలు అదే రోజులలో వారము రోజులలో [4] పైన తెలిపిన టెండరు షెడ్యూలు ఆఫీసు పనివేళలలో వారము రోజులలో అమ్మబడును.

రిజిస్ట్రార్,

నాగార్జున యూనివర్శిటీ నాగార్జున నగర్.

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3. Editor: S. Radhakrishna, Vijayawada. Phones: 75667 & 75226.

క్రీడారంగం:

బేడీ పై బ్రిటిష్ పత్రికలలో దుమారం

లండన్, జనవరి, 19: ఎం.సి.సి. జట్టులో అర్హతను గాని నిబంధనలో జరిపి రాజకీయ ప్రయోజనాలు లభించేలా ఇలాగ బ్రిటిష్ పత్రికలలో రెచ్చ మొదలు ఇంకా సాగుతూనే వున్నాయి.

మొదటి రెండు రోజు లోపు వికెట్లు పోయి భారత జట్టు పీకల మీదుగా పడ్డపుడు నిరాశ పిన్నట్లూలో బేడీ పై అలోచన చేయటం ఎం.సి.సి. జట్టుతోటు భారత్‌లో జన్మ టిన్నట్టు బ్రిటిష్ పత్రికా విశేషాలు వీరా భిప్రాయాన్ని వెలిబుచ్చారు.

డెయిలీ ఎక్స్‌ప్రెస్ విశేషాలు పాట్రిక్‌బేడీ పట్ల తీవ్ర దారుణంగా విమర్శించారు. జాన్ లేవర్ ప్రతిభను కాపాడదానికయినా భారత జట్టు నాయకుడు పిన్నిపాగుడు పట్టు ఇంగ్లాండ్ నిర్వహణలోపాలనిఅయిన సూచించారు. డెయిలీ ఎక్స్‌ప్రెస్‌లో బేడీ వ్యంగ్య చిత్రాన్ని కూడా ప్రచురించారు. తలపాగావున్న పోజులోను, తెలివితేటలోను బేడీనితూలార్చ్యాన్లలో పోలు పరిచారు. బేడీ తలపాగా ముడిలో అక్రమంగా పలు వస్తువులకి తావుకల్పిస్తు న్నట్లుగా చాలా రాశారు అనుమతించబడుతు న్నదని, లేదా రాడార్ స్టేషన్ అందులో వుండి ఎంటుందని, లేదా భోజన విరామ సమయానికి టీవిరామ సమయానికి మధ్యకాలంలో తిన దానికి ఆహార పదార్థాలు ఎవరైనా అందులో పెట్టుకొని వుంటాడని కార్టూన్ క్రింద వ్రాశారు. బేడీ తలముడి లేదా పల్కా అక్రమ సంబంధాలతో అర్థ్యమయి రిట్నుగోలులో పడుతూ రాయబడ్డాయి.

భారతదేశ్రేష్ఠ కంట్రోల్ బోర్డ్ అధ్యక్షుడు సి. సి. సి. సభ్యులు జ్ఞప్తికాలు 3వ పరిస్థితి తప్పకపోవ లాంటి గ్రిల్లియర్ పరి మెట్రో బ్యాన్‌ఫోర్డ్ పిల్చారు.

పరాయిలు వాయిదాలు చేసారు పట్టి పాలకు లోనయినపుడు శుభలోపాలు చేయటమేమి గట్టిగా నమ్ముకున్నట్టు పైపట్టు నిరసన జార్నల్‌బుక్ వ్రాశారు.

పుట్‌బాల్ సెమీ ఫైనల్స్‌లో ఆంధ్రజట్టు

పాట్నా, జనవరి, 19: సంతోష్‌ట్రాఫీ కోసంఅర్జున జరుగుతున్న 33వ జాతీయ ప్రదర్శనలో పోటీలో ఆంధ్రప్రదేశ్ జట్టు నిన్న డబుల్‌జెన్ సెమీఫైనల్సుకు చేరుకుంది.

సి. విభాగంలో క్వార్టర్ ఫైనల్సులోగోతో నిన్న కేరళను 2—1 గోలులో పోరాడి చివ చివరిజట్టు గోలు సగటు సంఖ్య ప్రకారం సెమీఫైనల్సుకు చేరుకునే అవకాశం కోల్పోయింది. మీరోర్ కప్పా ఆంధ్రకునిక్కుడ గోలులు రావడంతో ఆంధ్ర సెమీఫైనల్సుకు చేరుకున్నది.

గుంటూరులో టెన్నిస్ పోటీలు

గుంటూరు, జనవరి, 19: గుంటూరు [illegible] నిన్న [illegible] 1 [illegible] [illegible] [illegible]





ఆర్థిక కార్యక్రమం అమలులో ఎవర్నీ విస్మరించం : గవర్నర్ ప్రకటన

[స్వకీయ విలేఖరి]

పాలకొల్లు, జనవరి 19 : రాష్ట్రంలో బుణభారం సమస్య తీవ్రంగా ఉన్నందువల్లనే తాను యిటీవల బుణభారం విముక్తి ఆర్డినెన్సును జారీ చేశానని ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ ఆర్.డి. భండారే తెలియజేశారు.

శ్రీ భండారే విన్న ఇక్కడ బహిరంగ సభలో మాట్లాడుతూ తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా ప్రాంతాల ధాన్యాగారాలు అయినప్పటికీ, బుణభారం వల్ల రైతులు, దుర్బల వర్గాలవారు కృంగిపోతున్నారని అన్నారు.

ప్రధానమంత్రి ప్రకటించిన 20 అంశాల ఆర్థిక కార్యక్రమం గురించి గవర్నర్ ప్రస్తావిస్తూ, ఈ కార్యక్రమం అమలు విషయంలో ఎవరినీ నిర్లక్ష్యం చేయడంగాని, ఎవరినీ బాధపెట్టడంగాని జరుగబోదని చెప్పారు.

అంతర్జాతీయ రాజకీయ పరిస్థితిని గురించి మాట్లాడుతూ మన దేశం కూడా లోడసీ యుగంలో ప్రవేశించినందువల్ల మన దేశం సాధించిన ప్రగతిని చూసి సంపన్నదేశాలు అసూయ పడుతున్నాయని చెప్పారు. మన దేశాన్ని ప్రస్తుతంలో పెక్కుదేశాలకన్నా ముందుకు తీసుకుపోతున్నందుకు ప్రధాన మంత్రి నాయకత్వాన్ని ఆయన ప్రశంసించారు.

కుటుంబ నియంత్రణ పాటించాలని, పరకట్నాన్ని, కులతత్వాన్ని, అస్పృశ్యతను నిర్మూలించాలని ఆయన ప్రజలకు ఉద్బోధించారు.

శ్రీ భండారే శ్రీమతి శకుంతల భండారే 663 మందికి 13లక్షల రూపాయల చొరకు సొమ్మును, బుణాలను పంచిపెట్టారు. పశ్చిమ గోదావరి జిల్లా పెడ్యాల్లు కులాల సేవా సహకార సంఘం, స్టేట్ బ్యాంకి, ఆంధ్ర బ్యాంకి, ఇండియన్ బ్యాంకి, సహకార కేంద్ర బ్యాంకి యిందుకు సహకరించి పెట్టాయి. పెడ్యాల్లు కులాలక, పెనుకలడిన తరగతులకు చెందిన 403మందికి ఇళ్ల స్థలాలకు పట్టాలను పంచిపెట్టారు. దుర్బల వర్గాలకు చెందిన 22మందికి మిగులు సాగుభూమిని పంచిపెట్టారు. జిల్లాకలెక్టర్ శ్రీ రాంబాబు జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ముఖ్యమంత్రి తుపాను బాధితుల సహాయనిధికిగాను ఒకలక్ష 500 రూపాయలకు చెక్కును శ్రీ రాంబాబు గవర్నర్‌కు అందజేశారు. దుర్బలవర్గాలకు ఎక్కువ సహాయంచేయాలని శ్రీ టి. మనలయ్య విజ్ఞప్తి చేశారు.

సభకు అధ్యక్షత వహించిన గ్రామీణ అభివృద్ధి శాఖమంత్రి శ్రీ పరకాల శేషావతారం మాట్లాడుతూ దేశంలో బుణభారంవిముక్తికి ఆర్డినెన్సును జారీచేసిన రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్ మొదటిదన్నారు. పాలకొల్లు మునిసిపల్ ప్రత్యేకాధికారి శ్రీడి. ఆర్.గోపాల్ పట్నాయక్ గవర్నరుకు పన్నాల పత్రం సమర్పించారు. సబ్ కలెక్టర్ శ్రీ పి. రమాకాంత్‌రెడ్డి స్వాగతం పలికారు. డి. ఆర్. ఓ. శ్రీ బి. రఘోత్తమరావు వందన సమర్పణచేశారు.

రేపటినుండి మ్యాట్నీలో
విజయవాడ-ఊర్వశి
70 MM A c లో
కొలంబియా పిక్చర్స్‌వారి
'అందరూ పిచ్చివాళ్లే'
(WATCHOUT WE'RE MAD)
హాస్య చిత్రపరంపరలో నిర్మాణం [కలర్]
తారాగణం:
కెన్నీ కాస్ — జిమ్ పెన్సిక్

సిటీ ఫైనాన్షియర్స్
(రిజిస్టర్డు)
కాకినాడ
తేది 12-1-77 న జరిగిన
22 వ డ్రా ఫలితములు
నం. 1255, 1017
1726 లు

దురభ్యాసమువలన యువ యువ్వనమును బాధాంబత్య జీవితాన్ని మార్చదర్శి
డా॥ రాయ్
[స్పెషలిస్టు] ను సంప్రదించి బుద్ధిమంతం పొందండి.
ఉ. 8—1 సా. 4 — 9-30
రాయ్ మెడికల్ హాల్ ఆలంకార్ టాకీస్ ఎదుట,
విజయవాడ-3 Phone: 74658

ఆలోచన ప్రవాహాన్ని దేవ తయారు...
బిల్
సిరా
తయారీలు:
ఇండస్ట్రియల్ రిసెర్చికార్పొరేషన్
మదరాసు-600 041. మరియు బంగళూరు-560 008
ADWAVE/IRC/372 TEL.

జనవరి 26 విడుదల! ఉదయం ఆటతో



ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్
అత్తవారిల్లు
ఎ.వి.సుబ్బారావు కె.ప్రత్యగాత్మ టి.చలపతిరావు నవయుగ

అల్లు వెంకటేశ్వరరావు స్మారక పాఠశాల భవనం

అల్లు వెంకటేశ్వరరావు స్మారక పురపాలక సంఘ పాటశాల భవననిర్మాణానికి గవర్నర్ శ్రీ భండారే ఈ ఉదయం శంకుస్థాపన చేశారు. సినీనటుడు శ్రీ అల్లు రామలింగయ్య కుమారుని స్మారకచిహ్నంగా ఈ నిర్మాణానికి పదివేల రూపాయలు విరాళం ఇచ్చారు. పురపాలక కమిషనర్ శ్రీ డి. ఆర్. గోపాల్ పట్నాయక్, డా. ఆచంట వెంకటగోపాలం, వోడిశెట్టి సూర్యారావు, అందే రాఘవరావు, చల్లా రావు, నండూరి శ్రీ రామారావుగార్లు వెంట రాగా శ్రీ భండారే, శ్రీమతి శకుంతలా భండారే వేదమంత్రయుక్తంగా వేదికవద్దకు విచ్చేశారు. శ్రీ అల్లు రామలింగయ్య, వారినతీమణి శ్రీమతి కనకరత్నం గారలు గవర్నర్ దంపతులను పూలమాలాంకృతులను చేశారు. శ్రీ అల్లు అరవిందు సందేశాలు చదివారు. స్మర్తియుని స్మారకచిహ్నం తల్లిదండ్రులకు, కుటుంబ సభ్యులకు చిరస్మరణీయం కాగలదని, అనిర్వచనీయమైన చరితాలలో ఈ సంఘటనలు మరపురాని ఘటనాలని శ్రీ గవర్నర్ పలికి ముగ్ధులై రామలింగయ్య దంపతులను అభినందించారు. శ్రీ అల్లు రామలింగయ్య శ్రీ గవర్నరుకృతజ్ఞతలు తెలియచేశారు. పంచాయతీ శ్రీ నరసింహ రావు, పి.సి.సి. అధ్యక్షులు శ్రీ టి. నుమలయ్యగార్లు కార్యక్రమంలో పాల్గొన్నారు.

గవర్నర్ శ్రీ భండారే, శ్రీమతి శకుంతలా భండారే పిఠాపురంలో [illegible] పాల్గొన్నారు. [illegible] శ్రీ [illegible] అధ్యక్షులు శ్రీ [illegible] రామారావు, [illegible] శ్రీ [illegible] శ్రీ గవర్నర్ దంపతులను [illegible]

దాడిట్టు సంఘముల సమావేశం

[illegible]

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభలు
విజయవాడ
1977 జనవరి 29, 30 తేదీలలో కార్యక్రమము

29-1-77 శనివారం } ఉదయం, సాయంతం ప్రతినిధుల సమావేశం
30-1-77 ఆదివారం } ఉదయం 9 గంటలు మొదలు 11-45 ప్రతినిధుల సమావేశం

శ్రీ కాకరవర్తి భావనారాయణశ్రేష్ఠి కళాశాలలోనుండి 30-1-77 సా. 3.00 గంటలకు ఊరేగింపు ప్రారంభం

సా॥5 గం॥కు: మహాసభ మునిసిపల్ స్టేడియం గ్రౌండ్సులో
ప్రారంభకులు: శ్రీ ఉన్నం సీదాసీగుప్తా (హర్యానా ముఖ్యమంత్రి)
ప్రధాన అతిథి శ్రీ జలగం వెంగళరావు (ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి)
అధ్యక్షులు: శ్రీ కె. రోశయ్య M. L. C.
బహుమతుల ప్రధానం: నువ్వుపిడ్డ సినీతార, కళాభారతి శ్రీమతి జమున
రాత్రి 8-00 గంటలకు
సినీతార కుమారి మంజుల & పార్టీచే నాట్యప్రదర్శనలు

29—1—77న ప్రతినిధులు మాత్రమే రాగోరెదము.

ఊరేగింపు, మహాసభల కార్యక్రమములు సిలిం తీయబడును. ఈ మహాసభలను వైశ్యసంఘీయులు గరంలో ఎప్పుడూ జరిపించియుండనట్టి భారీఎత్తున జరుపుటకు ప్రదర్శనములు సిద్ధిరామంగా సాగుచున్నవి. రాష్ట్రంలోని నలుమూలల నుండి చేరాలిగా ప్రజానీకం 30—1—77 కార్యక్రమములలో పాల్గొన ప్రార్థన.

ఊరేగింపులో పందలకొంది స్కూటర్లు, మోటారుసైకిళ్లు, బస్సులు, లారీలు చిన్నకార్లు పాల్గొనుటకు జిల్లా తాలూకా సంఘాలు, కార్యకర్తలు కదలి వస్తున్నారు.

విజయవాడ పట్టణపట్ల, అన్ని ముఖ్యమైన సెంటర్లనుండి ప్రత్యేక బస్సులను ఆర్. టి. సి. వారిచే నడిపించుటకు కృషి జేస్తున్నాము. ఈ మహాసభలు వైశ్య సంఘీయులు చైతన్యపరులై శ్రీమరిశెంటిరాగాంధి అధ్యక్షతన మహోన్నతముగా కొనసాగుచున్న 20 సూత్రముల అభ్యుదయకార్యక్రమములను, యువజనసంఘనాయకుడు శ్రీసంజయ్ గాంధీగారి 5 సూత్రముల కార్యక్రమములను జనబహుళపరుచుట ఉద్దేశింపబడినవి గాన ప్రతి ఒక్క సోదరి, సోదరుడు దీనిని ప్రత్యేక ఆహ్వానముగా భావించి కార్యక్రమములలో పాల్గొని జయప్రదం చేయగోరుచున్నాము.

నర్సార్ శ్రీ బయన వీరరాఘవరావు — అహ్వానసంఘ అధ్యక్షులు
శ్రీ ఎం.వి.ఎన్. బ్రహ్మానందం, శ్రీ మూరం శివరామకోటి — ప్రధాన కార్యదర్శులు,

గమనిక: [1] విశ్రాంతి వసతి కావలయువారు, హోటలు పోకర్యములు కావలసిన శ్రీ నచ్చిత్తలుసు వెంకట సుబ్బారావు, వసతి సంఘాధ్యక్షులు, కొత్తగుళ్ళు, విజయవాడ—1. గారిని సంప్రదించండి. ఫోన్ నెం. 61280 & 73177.
[2] స్త్రీలకు ప్రత్యేక స్థలము కలదు.

నేడే ప్రారంభం
N. T. C.
నేషనల్ టెక్స్‌టైల్ కార్పొరేషన్‌వారి ఆధరేజ్డ్ షో రూం
జగత్తా షో రూమ్
ప్యాడు రోడ్, నరసరావుపేట
మేనేజింగ్ పార్టనర్: A. వెంకటేశ్వర్లు, M. Sc.
ప్రారంభకులు
S. G. పర్వీజ్, డివిజనల్ మేనేజరు, N T C. హైదరాబాద్
ఈరోజు రాత్రి గం॥ 8.20 లకు ప్రారంభోత్సవము గావించెదరు
అందమునకు మచ్చుకు మంచి మంచి డిజైన్సులో అన్ని రకముల N.T.C.వారి కంబోలు మరియు జనతా మిల్లు వస్త్రములు గవర్నమెంటువారి ధరలకు లభించును